

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ





శ్రద్ధాంజలి
ఆత్మీయతకు మారు పేరు,
మీ జ్ఞాపకాలు మరువలేనివి
కీ.శే. వీర్ల వెంకట గోపాలకృష్ణమూర్తి గారి
మరణం మాకు తీరని లోటు,
వారి ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుడిని కోరుతూ..
మీ కుటుంబ సభ్యులు



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 45 | ది. 17-5-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 45 | Date : 17-5-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


# పెట్టుబడులతో ఉత్తరాంధ్రకే వలసలు

- మూడేళ్లలో నేరడి బ్యారేజ్ పూర్తి
- స్వచ్ఛాంధ్ర కోసం ఆపరేషన్ క్లీన్ స్వీప్
- స్వచ్ఛ పథంతో రహదారుల శుభ్రం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- జిల్లాలోనూ 4 వాహనాల కాన్వాయ్‌తో సీఎం ప్రయాణం









**నరసన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వేటు పడిందని, ప్రజా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా ఉత్తరాంధ్రకే వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర తో పాటు రాయల సీమ కోస్తా జిల్లాల అభ్యర్థులు అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోజుకు ఓ డ్రామాతో వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి వద్దని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని తామ్రపల్లిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగించారు. "రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లోని రహదారులను శుభ్రపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని అర్హులకు స్వయంగా పింఛన్లు అందించడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతోంది. పేదరికం లేని సమాజం , ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. పిల్లలే సంపద అని పిలుపునిస్తున్నాను. అందుకే మూడు, నాలుగో సంతానానికి ప్రోత్సాహకం అందించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడో సంతానానికి 30 వేలు, నాలుగో సంతానానికి 40 వేలు ప్రోత్సాహకం ఇస్తాం. అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తున్నాం. రీ సర్వే ద్వారా భూముల రికార్డులు ప్రక్షాళన చేస్తున్నాం. ఎవరూ ట్యాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత తీసుకుంటామని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**సగర్వంగా స్వచ్ఛత వైపు అడుగులు..** "17 నెలలుగా మనం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేస్తున్నాం. పరిసరాలు, పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోంది. మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే మన అలవాట్లు మారుతాయి. అలవాట్లు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితేనే స్వచ్ఛాంధ్ర సాకారం అవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ. 3 లక్షలు. దీన్ని రాబోయే 22 ఏళ్లలో రూ. 54 లక్షలు చేయాలనే దిశగా ముందుకెళు_న్నాం. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు పీ4 తీసుకొచ్చాం. పైన ఉండే 10 శాతం మంది కింద ఉండే 20 శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకు రావాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుంది. ఆ దిశగా ప్రదాని మోదీ ముందుకెళ్తున్నారని" సీఎం చంద్రబాబు అన్నారు.

**జూన్ నాటికి 100 శాతం చెత్త శుభ్రం..** "ప్రజా ప్రభుత్వం వచ్చాక 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశాం. ఈ 23 నెలల్లో 121 లక్షల టన్నుల చెత్త తొలగించాం. జూన్ కల్లా వందశాతం పూర్తవుతుంది. డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామాల్లో 1,430 టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. రూ.1,254 కోట్లతో 6 వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టులు 6 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ.603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నాం. ఇవి అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తే డంపింగ్ యార్డ్ అనేదే ఉండదు. నెట్ జీరో క్యాంపస్ లో భాగంగా హాస్టళ్ల నుంచి వ్యర్థాలు లేకుండా ప్రణాళిక చేశాం, ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి, కిచెన్ గార్డెన్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్టింగ్, వాటర్ టెస్ట్ కిట్స్, ముస్తాబు వంటివి అమలుచేస్తున్నాం. ప్రతీ నెలా 10, 20 తేదీల్లో ఈ-వ్యర్థాలు సేకరిస్తున్నాం. చెత్త సేకరణకు 200 ఈ-ఆటోలు వినియోగిస్తున్నాం. ఈ నెలాఖరు కల్లా కొత్తగా 5,000 పుష్ కార్ట్స్, 12,000 ట్రై సైకిళ్లు తెస్తాం. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతం గ్రీన్ కవర్ ఉంది. 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటికి 47 లక్షల కేజీల చెత్తను సేకరించి రూ.8 కోట్ల విలువైన నిత్యావసరాలు ఇచ్చారు. కొత్తగా గ్రీన్ షాప్స్ ను ప్రారంభించాం. ప్రజలే అక్కడికి వెళ్లి ప్లాస్టిక్, ఐరన్ వంటి వ్యర్థాలను ఇచ్చి...వస్తువులు పొందవచ్చు. వావ్ పేరుతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి: జగన్

- కూటమి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్
- రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ప్రశ్న
- ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం సంపద సృష్టి అని ఎలా పిలుస్తుందన్న జగన్



**అమరావతి, మే 16 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు. వైసీపీ పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025-26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళలు దుర్మరణం.. నారా లోకేష్ దిగ్భ్రాంతి

**అమరావతి, మే 16 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చీడగ గ్రామానికి చెందిన కొందరు మహిళా కూలీలు ఉపాధి హామీ పనుల కోసం కాలినడకన రోడ్డు దాటుతుండగా, కాకినాడ వైపు నుంచి అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ లారీ వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై సత్యవతి, కృష్ణవేణి, చిట్టెమ్మ, అన్నవరం అనే నలుగురు మహిళా కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం ఉదయాన్నే ఉపాధి పనులకు వెళుతూ నలుగురు మహిళా కార్మికులు ఇలా దుర్మరణం పాలవ్వడం తనను ఎంతగానో కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి, కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు కూలీలను కాకినాడ సర్వజనాస్పత్రికి తరలించగా, వారికి మెరుగైన అత్యవసర వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కాకినాడ రూరల్ పోలీసులు పరారైన లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఏటా 60 లక్షల మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు

- ప్రజల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత - మంత్రి కొలుసు పార్థసారథి





**నూజివీడు,మే 16 (వార్తాప్రభ) :** సంజీవని కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 60 లక్షల మంది ప్రజలకు 41 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నూజివీడు పట్టణంలోని 14వ వార్డు బాపునగర్‌లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో మంత్రి అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధులు, డ్రైన్లను స్వయంగా శుభ్రం చేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 104 వాహనాల తరహాలో 904 మొబైల్ హెల్త్ వాహనాల ద్వారా మారుమూల గ్రామాల ప్రజల వద్దకే వెళ్లి రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు విలువ చేసే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఆ పరీక్షల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రజల ఆరోగ్య చరిత్ర తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ ఆరోగ్య పరీక్షల వివరాలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 60 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, రాబోయే 10 సంవత్సరాల్లో రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ఆరోగ్య వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్యాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకుని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణను నిర్లక్ష్యం చేసిందని, పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను కూటమి ప్రభుత్వం వారసత్వంగా స్వీకరించాల్సి వచ్చిందన్నారు. దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రి ఆ చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడం, తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేయడం, ప్లాస్టిక్ రీసైక్లింగ్ ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టడం వంటి వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. చెత్త సంపద వాహనాల ద్వారా ప్లాస్టిక్ అందించే ప్రజలకు టూత్‌పేస్ట్, సబ్బులు వంటి నిత్యావసర వస్తువులు అందిస్తున్నట్లు మంత్రి వివరించారు. నూజివీడు పట్టణాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. భావితరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి గుడ్డ సంచుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.నూజివీడు పట్టణానికి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) ఏర్పాటు కోసం కృషి చేస్తానని, అదేవిధంగా నూజివీడు ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.1980 ప్రాంతంలో ఇందిరాగాంధీ కాలంలో బాపునగర్ వాసులకు మంజూరు చేసిన ఇళ్ల స్థల పట్టాలు ప్రస్తుతం గృహ నిర్మాణ శాఖ వద్ద ఉన్నాయని, ఇళ్ల మరమ్మత్తుల కోసం బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలంటే పట్టాలు అవసరమని ప్రజలు వినతి చేయగా, డూప్లికేట్ పట్టాల జారీపై పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన ఆర్‌పీలు తమ పరిధిలోని రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, త్రాగునీటి సమస్యలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినీత మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడో శనివారం నిర్వహిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నిర్మూలనే ప్రధాన నినాదంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఫ్లోర్ లీడర్ దుర్గ ప్రసాద్, కె. పీరయ్య, స్థానిక ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

O.S. No. 655/2022

Between:

మామిడి మధుసూదనరావు

------వాది

మరియు

ఘంటశాల అరుణ

------ప్రతివాది

TO.

ప్రతివాది : ఘంటశాల అరుణ D/o.నరసింహారావు, ఎంప్లాయి, R/o. D.No.14/391, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా

పై నెంబరు దావా లో ప్రతివాది అయిన మీకు దావా సమను అమలు నిమిత్తం ది 17.6.2026నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకు పైకోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వాయిదా తేదీ :17.06.2026**

ఇట్లు

**K.V.S.సాయిబాబు**

వాది తరపున న్యాయవాది, మచిలీపట్నం

సెల్ : 93983 76556

**IN THE COURT OF II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**

O.S.NO.82 OF 2021

Between:

STATE BANK OF INDIA, RACPC-1, Vijayawada rep by its Chief Manager

------Plaintiff

AND

Kotte Suresh son of Venkata Ramana 4-297, Medar Bazar, RTC bus stop road, GUDIVADA-521 301

------Defendant

Defendant take suit summons in the above suit filed against you by the Plaintiff for recovery of amount of Rs.2,69,100/- under loan account No.36004192011 and the suit stands posted to 03-07-2026 for your appearance, at 10.30 A.M., before this Hon'ble Court on that day. Else next step follows.

//By Order//

**T.V.N.VASUDEVARAO**

Advocate for Plaintiff

Vijayawada-1

**IN THE COURT OF THE 1st ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**

O.S.NO.1262/2024

Between:

Tamilnad Mercantile Bank limited
Vijayawada-1 town Branch
Rep by its Manager / Principal Officer

------Plaintiff

AND

1. Dadi Anuradha & Others

------Defendants

To.

**D4.** Golla Narayana Rao
Flat No FOF-4, Vijay Sradha Towers,
Madhu Gardens, Mogalrajpuram, Vijayawawa

**D6.** Khasim Khan S/o Washir Khan
Flat No.1, First Floor, DAR Tower,
Door No.12-2-112, Block No.1
BRP Road, Railway Station road, Vijayawada-1

పై నెంబరు దావా లో ప్రతివాదులు అయిన మీకు దావా సమాన్లు నిమిత్తం ది 30-6-2026వ తేదిన వాయిదా వుంది ఉన్నది. కనుక ఆరోజు ఉదయం 10-30ని॥లకు మీరు స్వయంగా కాని లేక మీ ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల మీకు పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉతర్వుల ప్రకారం)**

**వాయిదా తేది : 30-6-2026**

ఇట్లు

**DP Rama Krishna**

వాది తరపు న్యాయవాది, విజయవాడ

**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

O.S.NO.1601/2025

Between:

Bank of Baroda
Rep by its Branch Manager
N.T.R. Colony, Vijayawada

------Plaintiff

AND

Smt. Gali Bhameswari Venkata Naga Subba Kumari
W/o Bala Krishna
Prop : Padmavathi enterprises
D.No.32-30-18, Surya Residency
Flat No.8, 5th Floor, T.V.Rao Street
Maruthi Nagar, Vijayawada-520004

------Defendant

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై దావా బాకీ రు.1,52,763లుకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది.2-07-2026వ తేదిన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు

**డాక్టర్ దారా సత్యనారాయణ**

వాది బ్యాంకు తరపు న్యాయవాది
కడియాల బుచ్చిబాబు రోడ్డు, మొగల్‌రాజపురం,
విజయవాడ-520010
సెల్ : 9440320435

విజయవాడ
తేది.11-05-2026

**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

O.S.NO.1790/2023

Between:

1) Bobbala Samba Siva Rao
2) Bobbala Prathima

------Plaintiffs

And

Peela Satya Narayana
S/o Rama Murthy Sukruthi
Tri Pulex Villa No.4, Gunadala, Vijayawada-520004

------Defendant

పై నెంబరు దావా వాది ప్రతివాదిపై విజయవాడ కార్పోరేషన్ పరిదిలో ఉన్న గుణదలలో Sri Rama Murthy Sukruthi Villa No.4 అద్దెదారుడుగా కొనసాగుతున్నందున అద్దె దారుడు అనగా ప్రతివాది Vacate చేయించుటకు మరియు అద్దె బకాయిలు వసూలు నిమిత్తము పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది.17-06-2026వ తేదిన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు

**శ్రీ టి.వి.యల్.నరశింహారావు**

వాది తరపు న్యాయవాది
లక్ష్మీనగరం, సత్యనారాయణపురం,
విజయవాడ-520003
సెల్ : 9885603779

విజయవాడ
తేది.11-05-2026

# దళిత క్రైస్తవులపై కేసులంటే పిచ్చుకపై బ్రహ్మాస్త్రమే

## మాల మహానాడు నాయకులు లాయర్ శిరసాని ప్రకాష్



**వినన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ త్రిబుల్ ఆర్ దళిత క్రైస్తవులైన కారే ప్రవీణ్, నవీన్ బ్రదర్స్ సోషల్ మీడియా మెసేజ్ ల పై కేసులు పెట్టడం అంటే పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వంటిదేనని మాల మహానాడు నాయకులు శిరసాని ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న త్రిబుల్ ఆర్ తన నియోజకవర్గంలో ఉన్న ప్రతి వాళ్లు తమ బిడ్డలవలే చూసుకోవలసిన పరిస్థితిలో కులమతాల మధ్య విభేదాలు సృష్టించటం విచారకరమని అసలు దీనికి బీజం వేసిన వారు ఎవరో ప్రజలకు తెలుసు అని కేసులు పెట్టి భయభ్రాంతులను చేయటం దురదృష్టకరమని ఆయన పెద్ద మనసుతో కేసులను వెనుకకు తీసుకోవాలని విస్సన్నపేట మండల మాల మహానాడు నాయకుడు లాయర్ ప్రకాష్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



**సామర్లకోట,మే 16 (వార్తాప్రభ) :** విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే కార్యక్రమం బడి పిలుస్తుంది రా ఎన్రోల్మెంట్ డ్రైవ్ సామర్లకోట మండలం మాధవపట్నంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ అసిస్టెంట్ అమ్మాజీ ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా పొందే లాభాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. దాంతో తల్లిదండ్రులు, పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రైవేటు పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదంతో ఇంటింటికి అమ్మాజీ చేపట్టిన బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

# జనగణన సర్వే ను తనిఖీ చేసిన తహసీల్దార్



**పెనుగంచిప్రోలు, మే 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో జరుగు తున్న జన గణన కార్యక్రమాని శనివారం తహసీల్దార్ శాంతి లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు, మండలం లోని క్రింది స్థాయి అధికారులకు ఆదివారం నాటికి జనగణ న పూర్తి చేయాలని తెలిపారు,జనగణ న సర్వే కోసం వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించా లని తెలిపారు,సర్వే వారికి ఓటీపీలు, ఆధార్ నంబర్, పాన్ నంబర్ తెలపవలసిన అవసరం లేదని అన్నారు..

# గూడూరు లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర



**పెడన,మే 16 (వార్తాప్రభ) :** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు గూడూరు మండలం గూడూరు గ్రామ హైస్కూల్ ఆవరణలో ముఖ్య అతిధిగా విచ్చేసిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా. మధుసూదనరావు చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజకుమారి మండల ప్రత్యేకాధికారి జి మోహనరావు డిప్యూటీ ఎంపీడీఓ ఉమామ హేశ్వరావు తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎ బేగ్ ఈఓ శివరామకృష్ణ సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రముఖ సేవా తత్పరులు రామ్మోహన్ సతీమణి "ప్రమీల" కన్నుమూత



**ఒంగోలు,మే 16 (వార్తాప్రభ) :** హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జర్నలిస్టు నిమ్మరాజు రామ్మోహన్ సతీమణి శ్రీమతి ప్రమీల (64) గుండెపోటుతో గురువారం రాత్రి ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చలపతిరావు (సీనియర్ జర్నలిస్ట్), బాలసుబ్రహ్మణ్యం (సచివాలయం ప్లానింగ్ విభాగం) ఎన్ జి బి ఎం కృష్ణ (పవర్ గ్రిడ్) రామ్మోహన్ సోదరులు. ప్రమీల మహోన్నత ఆత్మకు సద్గతులు కలగాలని కోరుకుంటూ, ఆమె లేని తీరనిలోటును భరించే శక్తిని, ధైర్యాన్ని తమ అన్నయ్యకు, కుటుంబ సభ్యులందరికి ప్రసాదించాలని ఆ భగవంతున్ని వీరు ప్రార్థించారు. జర్నలిస్టుల శ్రేయోభిలాషి,సేవా తత్పరులు అయిన నిమ్మరాజు రామ్మోహన్ కు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, వారి సతీమణి దివంగత ప్రమీల ఆత్మ కు శాంతి కలగాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు ఒక ప్రకటనలో కోరారు.

# మెడికవర్'లో అరుదైన శస్త్రచికిత్స చికిత్స

## • హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తరహాలో వైద్యం



**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** కాకినాడ మెడి కవర్ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. తలలోని రక్త నాళాలకు రక్తం గడ్డకట్టి ఉన్న వైద్యాన్ని తలకు ఎటువంటి గాయం చేయకుండా ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా వారు నిర్వహించారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను మెడికల్ ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎన్ అంజిబాబు శనివారం ఆసుపత్రిలో విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల తిరగడం, బాధించడం ఎక్కువగా రావడంతో ఒకరు (పేరు గోప్యంగా ఉంచమని కోరారు) ఆసుపత్రికి వచ్చారన్నారు. దీనికి సంబంధించి ఆసుపత్రి న్యూరో విభాగానికి చెందిన వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి (ఎండో వ్యాస్కులర్ సర్జరీ) శస్త్ర చికిత్స చేయాలని వారితో చెప్పారన్నారు. ఆ తర్వాత వారు బెంగుళూరు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం పొందగా వారు కూడా తాము చెప్పిన పద్ధతిలోనే శస్త్ర చికిత్స చేయాలని చెప్పడంతో తిరిగి మెడి కవర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారన్నారు. రోగికి అన్ని సిద్ధం చేసి (తొడ నుండి తలకు వైరు ద్వారా) ఇంటర్వెల్షివ్ రేడియాలజీ అనే పద్ధతిలో వైద్యం చేసినట్లు చెప్పారు. రోగి ఆరోగ్యంగా ఉన్నారని బిపి, గుండె పనితీరు బాగున్నట్లు అంజిబాబు చెప్పారు. ఈ తరహా వైద్యం హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై వంటి సిటీలలో ఉండేదని ప్రస్తుతం ఆ తరహా వైద్యం మెడి కవర్ ఆసుపత్రిలో అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో వైద్యులు లింగోలు చందు, కృష్ణ భాస్కర్, శ్రవణ్, అజయ్ రాకేష్, అరవింద్, రత్న మౌనిక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా అడుగులు ఎమ్మెల్యే

**తిరువూరు,మే 16 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలో నిర్వహించిన గుడ్ మార్నింగ్ తిరువూరు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు 12వ మరియు 13వ వార్డులలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, అభివృద్ధి పనులపై అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పెట్రోల్, డీజిల్ కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కార్లకు బదులుగా సైకిల్‌పై వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు 13వ వార్డులో ముత్యాలమ్మ గుడి వద్ద, ఎన్టీఆర్ విగ్రహం పక్కన బోర్‌వెల్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించారు. =జజ పైపులు మరియు కనెక్టింగ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 12వ వార్డు బోయ బజార్ రోడ్ నుండి జాస్తి బుల్లెమ్మ గారి ఇంటివరకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 12వ వార్డులో జ్యోతి నిలయం వద్ద బోర్‌వెల్ అవసరాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అర్బన్ AE/DE అధికారులకు ప్రత్యేక సూచనలు: చేశారు. 12వ వార్డులోని మసీదు జంక్షన్ వద్ద ప్రమాదకరంగా ఉన్న 11KV విద్యుత్ వైర్‌ను తొలగించి, దెబ్బతిన్న ఇనుప స్తంభాన్ని తక్షణమే మార్చాలని ఎమ్మెల్యే ఆదేశించారుప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, సాదాసీదా జీవన విధానంతో ప్రజలకు మరింత చేరువైన ఎమ్మెల్యే కి స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పట్టణ, వార్డు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు పెద్దలు పాల్గొన్నారు.



# విద్యార్థుల డేటా తొలగింపు న్యాయ సూత్రాలకు విరుద్ధం



**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా అలాగే సంబదిత పాఠశాల యజమానుల అనుమతులు లేకుండా యూడిఐ ఎస్ఈ పోర్టల్లో నమోదైన విద్యార్థుల వివరాలను తొలగించడం, మార్పులు చేయడం చాలా దారుణమని ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ఫెడరేషన్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీనిపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం కాకినాడ అశోక్ నగర్లో ఉన్న ఎంఎస్ఎన్ విద్యాసంస్థల్లో ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం జరిగింది. దీనికి సంబంధించి వివరాలను వారు వెల్లడించారు. కోర్టు 2021లో ఇచ్చిన ఆదేశాలు కూడా వ్యతిరేకంగా ఉన్నాయని పాఠశాల యజమానులు పేర్కొన్నాయి. విద్యార్థుల డేటా అనేది ఆయా ప్రైవేట్ విద్యాసంస్థల పరిపాలన, డిజిటల్ రికార్డులలో ముఖ్య భాగమై ఉండగా ఆ సంబంధిత యాజమాన్యానికి సమాచారం ఇవ్వకుండా ఏ అధికారైన దాని తొలగించడం లేదా మార్పులు చేయడం న్యాయ సూత్రాలు విరుద్ధమని వారు తెలిపారు. డేటాలో అక్రమ జోక్యం వల్ల పాఠశాలల విద్యార్థుల సంఖ్య, అకడమిక్ పరిపాలన, ప్రభుత్వ అనుమతులు, గణాంకాలు, ఇతర చట్టబద్ధ ప్రక్రియలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని ప్రైవేట్ పాఠశాలలకు డేటా మార్పులు చేయవద్దని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే కోర్టు ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నాయకులు కాకినాడ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ బేగ్, కార్యదర్శి జీ సుశీల, కాకినాడ రూరల్ కార్యదర్శి ఆర్వి రమణ మూర్తి, కాకినాడ రూరల్ అధ్యక్షుడు హుస్సేన్ షా, సామర్లకోట అధ్యక్షుడు ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, రాష్ట్ర న్యాయ సలహాదారుడు ఎం శ్రీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గురువులకు ఆర్థిక గౌరవం కావాలి

## - డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ రీ ఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వి.ఎస్. రామాంజనేయులు



**కైకలూరు, మే 16 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారని అనుకున్నాం... కానీ...అలా లేదనీ డెమొక్రటిక్ ప్రోగసివ్ రీ ఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జివిఎస్ రామాంజనేయులు పేర్కొన్నారు. ఇండియా లో ద్రవ్యోల్బరణం తాండవిస్తుండగా టాప్ 1 ౘ 2 గా తెలంగాణా,ఆంధ్రా లుండటం,పైగా ఉచితాల ప్రభావం వల్ల ఉపాధ్యాయుల, ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిందనీ ఆయన పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరల పెరుగుదల భారం మోయలేక మరీ ఇబ్బంది పడుతునోమనీ, డి. ఏ (కరువుభత్యం)లు లేవనీ, ఐ.ఆర్.( మధ్యంతర భృతి )లేదన్నారు. . పి ఆర్ సి (పే రివిజన్ కమీషన్) లేదనీ, పని ఏమాత్రం తగ్గలేదనీ, ఒత్తిడి మాత్రం యదాతదమ్ అన్నారు. ఇదివరకు వేసవికాలంలో పెద్దగా వర్క్ ఉండేది కాదనీ, ఈ సంవత్సరం వేసవికాలం కూడా రకరకాల పనులు ఇస్తున్నారన్నారు. సెలవులు లో పని చేయించే టట్లైతే ఉపాధ్యాయుల వ్యవస్థ కూడా నాన్ వెకేషన్ (వేసవి సెలవులు లేని వ్యవస్థ/ డిపార్ట్మెంట్) గా మార్చి, సంవత్సరానికి 30 రోజులు సంపాదిత సెలవులు మాకు కూడా ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. పేరుకే సెలవులు... అసలుకి పనులకే అంత అన్నారు. వేసవి సెలవులు క్యాలెండర్‌లో మాత్రమే ఉంటే, ఉపాధ్యాయుడికి విశ్రాంతి ఎక్కడుంటుందన్నారు. సెలవుల్లోనూ డ్యూటీలు... ట్రైనింగులు, సర్వేలు, డేటా ఎంట్రీలు చేయాలన్నారు. కానీ హక్కుల మాత్రం శూన్యమన్నారు. ఇప్పుడు సంఘాలు స్పష్టంగా అడగాల్సిన ప్రశ్న "వేసన్ ఇచ్చి పని పెడతారా... లేదా పని ఇచ్చి సంపాదిత సెలవు ఇస్తారా"అని రామాంజనేయులు వివరించారు. టీచర్లను సెలవులు లేని వ్యవస్థగా ప్రకటించాలన్నారు. సంవత్సరానికి 30 రోజుల సంపాదిత సెలవులు ఇవ్వాలన్నారు. లేకపోతే వేసవి సెలవుల్లో ఎటువంటి అధికారిక పనులు ఉండకూడదన్నారు.. ఉపాధ్యాయుడు యంత్రం కాదనీ,విశ్రాంతి హక్కు కూడా ఉద్యోగ హక్కే అన్నారు. పనికి గౌరవం కావాలన్నారు. సెలవులకు పవిత్రత కావాలి. ఉపాధ్యాయునికి న్యాయం, గౌరవం కావాలనీ జివిఎస్ రామాంజనేయులు డిమాండ్ చేశారు.

# బైక్ ఫైన్ కంటే ప్రాణం ముఖ్యం..అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అర్జున్

## • ఎస్సై అర్జున్ పై ప్రశంసలు కురిపిస్తున్న ప్రజలు, అభినందిస్తున్న అధికారులు



**పెనుగంచిప్రోలు,మే 16 (వార్తాప్రభ) :** వాహనదారుల ప్రాణ రక్షణే ధ్యేయంగా పెనుగంచిప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ అర్జున్ చేపట్టిన వినూత్న రోడ్డు భద్రతా కార్యక్రమం స్థానికంగా పెను సంచలనంగా మారింది. బైక్ చలానా (ఫైన్) కట్టడం కంటే, హెల్మెట్ లేకుండా ప్రయాణించడమే అత్యంత ప్రమాదకరం అనే నినాదంతో ఆయన వినూత్న పంథాకు శ్రీకారం చుట్టారు. సాధారణంగా నిబంధనలు ఉల్లంఘిస్తే పోలీసులు జరిమానాలు విధించడం చూస్తుంటాం. కానీ ఎస్ఐ అర్జున్ అందుకు భిన్నంగా, హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహనదారులను ఆపి, ప్రభుత్వానికి ఫైన్ కట్టే బదులు, అదే డబ్బుతో అక్కడికక్కడే వారి చేతనే నాణ్యమైన హెల్మెట్లు కొనిపించి, వాటిని ధరింపజేసి పంపుతున్నారు. ఎస్ఐ కార్యచరణకు ముగ్ధులైన ఆర్డీవో రోడ్డుపై ఈ కార్యక్రమం జరుగుతుండగా వచ్చారు. ఆ మార్గంలో వెళ్తున్న నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్ మరియు పెనుగంచిప్రోలు తహశీల్దార్ శాంతి లక్ష్మి లు వాహనాలను ఆపి ఎస్ఐ చేస్తున్న పనిని నిశితంగా గమనించారు. పోలీసులు కేవలం శిక్షించడమే కాకుండా, ప్రజల్లో శాశ్వత బాధ్యత పెంచేలా ఎస్ఐ అర్జున్ చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతగానో హుందాతనంగా ఉందని అధికారులు ఇద్దరూ ఎస్ఐని మనస్ఫూర్తిగా ప్రశంసించారు. పోలీసులతో చేతులు కలిపిన రెవెన్యూ యంత్రాంగం ఎస్ఐ అర్జున్ విధినిర్వహణ శైలికి ముగ్ధులైన నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్ పెనుగంచిప్రోలు తహసీల్దార్ శాంతి లక్ష్మి లు కేవలం ప్రశంసలతోనే ఆగిపోలేదు. స్వయంగా తామే రంగంలోకి దిగి ఎస్ఐ తో కలిసి ఈ సామాజిక బాధ్యత గల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వాహనదారులకు రోడ్డు ప్రమాదాల తీవ్రతను వివరించి, వారి సొంత డబ్బులతోనే హెల్మెట్లు కొనిపించి, వాటిని అధికారుల చేతుల మీదుగా వాహనదారులకు పంపిణీ చేశారు. అధికారుల చొరవను చూసి వాహనదారులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. చలానా వేసి ఉంటే పోలీసులపై అసహనం వ్యక్తమయ్యేదని, కానీ తమ ప్రాణాల కోసం అధికారులే స్వయంగా నిలబడి హెల్మెట్ కొనిపించడం తమలో ఎంతో మార్పు తెచ్చిందని ప్రయాణికులు భావోద్వేగానికి లోనయ్యారు. ఇకపై ఎప్పుడూ హెల్మెట్ లేకుండా బైక్ నడపమని అధికారుల సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో సాగిన ఈ వినూత్న కార్యక్రమం ప్రజల్లో భారీగా అవగాహన పెంచడమే కాకుండా, ఉన్నతాధికారుల చేత శభాష్ అనిపించుకున్న ఎస్ఐ అర్జున్‌పై జిల్లా వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# కవి సోమన్న "వెన్నముద్ద" పుస్తకావిష్కరణ





**తిరుపతి, మే 16 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న "వెన్నముద్ద "పుస్తకావిష్కరణ దివ్యా రామమం,తిరుపతిలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథి శతావధాని ఆముదాల మురళి,ప్రత్యేక అతిథి తిరుపతి రచయితల సంఘం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, సభాధ్యక్షులు ఏ ఎల్ కృష్ణారెడ్డి, కృతి స్వీకర్త చంద్రశేఖర పిళ్ళై విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం ఈ పుస్తకాన్ని చంద్రశేఖర్ పిళ్ళై కి అంకితమిచ్చారు. పిదప బహు గ్రంథకర్త గద్వాల సోమన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అటవీ శాఖ అధికారులు, సాహితీవేత్తలు, శ్రేయోభిలాషులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# డెంగు నియంత్రణ ర్యాలీ నిర్వహించిన ఆరోగ్య శాఖ



**విస్సన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెల్ల దేవరపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ అశ్విని దత్తు ఆధ్వర్యంలో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ నిర్మూలన అవగాహన ర్యాలీని నిర్వహించారు. డెంగ్యూ మహమ్మారిని సమిష్టిగా పారదోలుదాంమన్నారు. చెక్ అంటే పరిశీలించటం క్లీన్ అంటే శుభ్రం చేయటం కవర్ అంటే మూత పెట్టడం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంపద సృష్టి డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు చంద్రన్న అందించిన మహోన్నతవరం





**విస్సన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో విస్సన్నపేట మండల కేంద్రంలో స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్ డబ్ల్యూ పిసి ద్వారా సంపద సృష్టి డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అప్పచెప్పడం చంద్రన్న ఇచ్చిన మహోన్నత వరమని ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు డాబా శ్రీను అన్నారు. కోటిన్నర రూపాయలతో విసన్నపేట మండల కేంద్రంలో ఏ కొండూరు గంపలగూడెం తిరువూరు మండలాలను అనుసంధానం చేస్తూ రా మెటీరియల్ సరఫరాకు అనవుగా ఏర్పాటు చేసినందుకు పెట్టుబడి లేకుండా సంపద సృష్టించుకునేందుకు ఆడపడుచులను భాగస్వామ్య చేయడం అందరి తరపున ప్రభుత్వాన్ని అభినందిస్తున్నా నన్నారు. నియమించబడ్డ మహిళలు గ్రామాలలో గతంలో అందించిన డస్ట్ ఫెన్ ల ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించేందుకు అవగాహనకు ఎస్ హెచ్ జి గ్రూపులను మిల్లితం చేయటం వలన ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని తాను నమ్మకంగా చెప్పగలను అని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు ఆకుల రాధ, ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కె లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఈవో హరికృష్ణ కుమార్, ఏపీవో జమలయ్య తదితరులు సంయుక్తంగా మొక్కలు నాటిన అనంతరం యంత్ర సామాగ్రిని పరిశీలించారు.

# ఇండ్ల జాబితా లెక్కింపు త్వరితగతిన పూర్తి చేయాలి



**నందిగామ,మే 16 (వార్తాప్రభ) :** పురపాలక సంఘ పరిధిలో జన గణన--2027 కార్యక్రమంలో భాగంగా ఇండ్ల జాబితా లెక్కింపులో భాగంగా సెన్సస్ జాయింట్ డైరెక్టర్ జి.ప్రసన్న కుమార్ మరియు చార్జ్ ఆఫీసర్ జి.లోవరాజు ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు జన గణనలో భాగంగా ఇండ్ల జాబితా లెక్కింపు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు సరైన మరియు పూర్తి వివరాలను తెలియజేయడశీ ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని తెలిపారు. అంతేకాకుండా ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని, కోరిన వివరాలు అందజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో భాగంగా సెన్సస్ అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్ శిరీష మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంధన ధరలపై సీపీఐ ఆందోళన!!

**ప్రజల నడ్డి విరిచిన పెంపు**
**ఆటో ట్రాలీ లాగి నిరసన**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 16 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని చౌరస్తా వద్ద సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శనివారం ఆటో ట్రాలీని తాళ్లతో లాగుతూ పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఘోర నిరసన వ్యక్తమైంది. నగర కార్యదర్శి కనకరాజ్, కార్పొరేటర్ మార్కపూరి సూర్య మాట్లాడుతూ, హైదరాబాదులో ప్రధాని మోడీ పొదుపు మంత్రం జపించిన కొద్ది రోజుల్లోనే ఇంధన ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుల జీవనోపాధి కష్టాల్లో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు చమురు, గ్యాస్ నిల్వలు అధికంగా ఉన్నాయని, అమెరికా--ఇరాన్ యుద్ధం ప్రభావం లేదని చెప్పి ఇప్పుడు ధరలు పెంచడం అన్యాయమని ప్రశ్నించారు. వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, వై.లెనిన్, గౌడిశల నరేశ్, కరీం, చంద్రశేఖర్, సుధీర్, జగన్, ఆసాల నవీన్, కొమ్ము రాజయ్య తదితరులు పాల్గొని సీపీఐ ఆందోళనకు బలాన్ని చేకూర్చారు.

# నాణ్యతతో, సకాలంలో పైపులైను నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆదేశం**



**శేరిలింగంపల్లి,మే 16 (వార్తాప్రభ):**మాదాపూర్‌లోని గోకుల్ ప్లాట్స్, మాతృ శ్రీ నగర్ కాలనీలలో రూ.75 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపడుతున్నామని ఆయన తెలిపారు.గోకుల్ ప్లాట్స్‌లో రూ.15 లక్షలు, మాతృ శ్రీ నగర్‌లో రూ.60 లక్షలతో పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు.పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు,నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు బండి రమేష్.



**కూకట్ పల్లి, మే16 (వార్తాప్రభ)** :కైతలాపూర్ డివిజన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంజయ్య నగర్ ,శ్రీహరి నగర్, ప్రగతి నగర్,లో పాదయాత్ర నిర్వహించారు.పాదయాత్రలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ,కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు.కాలనీలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.అంజయ్య నగర్ లో పార్కులు అభివృద్ధి, తాగునీరు,కమిటీ హాల్ ,రోడ్లపై అక్రమ పార్కింగ్ ,ట్రాఫిక్ మరియు ముఖ్యంగా యువత పార్కుల్లో వీధుల్లో గంజాయి మందు విక్రయాలపై శాంతి భద్రత గురించి స్థానికులు తెలియజేశారు,పవన్ నగర్ లో పార్క్ ఫెన్సింగ్ మరియు చిల్డ్రన్స్ పార్క్,శ్రీహరి నగర్ లో రోడ్డు మధ్యలో వాహనాలు ఉండటం తరచూ ఆక్సిడెంట్లు కావడంతో రోడ్డు డివైడర్ కొరకు స్థానికులు తెలియజేయడం జరిగింది,ప్రగతి నగర్ నుంచి వసుంధర వెళ్లే దారిలో తరచుగా ట్రాఫిక్ సమస్యపై చెప్పడం జరిగింది దీనికి నాలాపై రాంప్ కొరకు స్థానికులు తెలియజేశారు. దీనిపై బండి రమేష్ స్పందిస్తూ వెంటనే అధికారులతో మాట్లాడి త్వరలో అన్ని సమస్యలు పూర్తి అయ్యేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, తుమ్ వేణు,కర్కపెంటయ్య,సురేష్ యాదవ్,ప్రకాష్,మోయిస్,తూమ్ మనోజ్,సలీం ,శంకర్, సుశీల్ యాదవ్,బాలరాజ్ ,అక్బర్ ,మహేష్, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సుజనా ఫౌండేషన్ మొబైల్ మెడికల్ క్యాంప్ కు అనూహ్య స్పందన..



**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజక వర్గంలోని వించిపేట మసీదు వద్ద సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు.. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ క్యాంపులో 54, 55 డివిజన్ల ప్రజలు విశేషంగా వైద్య సహాయం పొందారు.. క్యాంప్ ద్వారా పలు సాధారణ అనారోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు, చికిత్స తో పాటు మందులు కూడా ఉచితంగా అంద చేశారు. ఈ క్యాంపులో వివిధ విభాగాల సీనియర్ వైద్యుల కన్సల్టేషన్ తో పాటు ఈసీజీ, ఎక్స్ రే, 2డీ ఎకో , తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.. శంకర్ నేత్ర చికిత్సాలయ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఆంధ్ర హాస్పటల్ వారి మెడికల్ టీమ్ క్యాంప్ కు సహకరించారు... కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఉమ్మడి కృష్ణజిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎమ్మెస్ బేగ్, గారు 54వ డివిజన్ టిడిపి నాయకులు అబ్దుల్ హర్షద్, గారు 54వ డివిజన్ టిడిపి అధ్యక్షులు షేక్ తారీక్ అజీజ్, బీజేపీ 54 డివిజన్ ఇంచార్జ్ మిల్టన్ జైన్ , షర్మిల ఠాగూర్ జిల్లా తెలుగు యువత నాయకులు షేక్ తాజుద్దీన్, సుజనా ఫౌండేషన్ ప్రతినిధులు కిరణ్, వెంకట రమణ, హరీష్ , సుజనా మిత్ర లు పాల్గొన్నారు. ఆదివారం కూడా ఈ క్యాంప్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు..

# రూపాయికి 'డాలర్' దెబ్బ!!

- రికార్డు స్థాయికి పతనం...
- చమురు ధరల మంట..పెట్టుబడుల తరలింపు...బలమైన డాలర్
- ఎందుకిలా? పరిష్కారాలేంటి?







**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 16 (వార్తాప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత దిగువ స్థాయికి పడిపోతోంది. ఇటీవలి కాలంలో రూపాయి విలువ ఏకంగా రూ96 మార్కును దాటి (?96.14 కి)రికార్డు స్థాయి పతనాన్ని నమోదు చేసింది. ఈ ఏడాదిలోనే రూపాయి దాదాపు 7% పైగా క్షీణించి, ఆసియాలోనే అత్యంత బలహీనమైన కరెన్సీగా నిలిచింది. అసలు రూపాయి ఎందుకు పడిపోతోంది? దీనివల్ల సామాన్యుడిపై, దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావం ఏమిటి? ఈ గండం నుంచి గట్టెక్కే మార్గాలేవో క్లుప్తంగా పరిశీలిద్దాం.

**రూపాయి పతనానికి ప్రధాన కారణాలు**

**ముడి చమురు ధరల మంట** పశ్చిమ ఆసియాలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు బారెల్‌కు 109 డాలర్ దాటాయి. భారతదేశం తన అవసరాలకు కావాల్సిన చమురులో 85% పైగా దిగుమతి చేసుకుంటుంది. చమురు ధరలు పెరిగినప్పుడు, వాటిని కొనుగోలు చేయడానికి భారత్ ఎక్కువ మొత్తంలో డాలర్లను చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి విలువ పడిపోతుంది. భారీగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిరత కారణంగా విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. సురక్షితమైన ఆస్తిగా భావించే అమెరికా వైపు ఈ పెట్టుబడులు తరలిపోతుండటంతో దేశంలో డాలర్ల నిల్వలు తగ్గి, రూపాయిపై ఒత్తిడి పెరుగుతోంది. అమెరికా వడ్డీ రేట్లు ఒ బలమైన డాలర్ అమెరికా ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండటం, అక్కడ వడ్డీ రేట్లు ఆశాజనకంగా ఉండటంతో అంతర్జాతీయంగా 'డాలర్ ఇండెక్స్' బాగా బలపడింది. ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు డాలర్లను కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు.

**రూపాయి పతనంతో వచ్చే సమస్యలు** ముంచుకొస్తున్న 'దిగుమతి చేసుకున్న ద్రవ్యోల్బణం' రూపాయి బలహీనపడితే మనం దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు ధర పెరుగుతుంది. దీని ప్రభావం నేరుగా సామాన్యుడిపై పడుతుంది.ఇంధన ధరల భారం ముడి చమురు దిగుమతి భారం పెరగడంతో దేశీయంగా లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు ?3 వరకు పెరిగాయి. ఇంధన ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి.

**కరెంట్ అకౌంట్ లోటు పెరుగుదల** ఎగుమతుల కంటే దిగుమతుల విలువ విపరీతంగా పెరిగిపోవడం వల్ల దేశ ఆర్థిక బ్యాలెన్స్ దెబ్బతింటుంది. పరిశ్రమలపై ప్రభావం ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఏవియేషన్ (విమానయానం), కెమికల్స్ వంటి దిగుమతులపై ఆధారపడే రంగాలు భారీగా నష్టపోతాయి. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల ఖర్చులు, విదేశీ ప్రయాణాలు మరింత ప్రియం అవుతాయి.

**గండం నుండి గట్టెక్కే మార్గాలు (పరిష్కారాలు)** రూపాయి మరింత పతనమై ?100 మార్కును తాకకుండా నిరోధించడానికి ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉంది:

**ఆర్బీఐ జోక్యం** రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న విదేశీ మార్పిడి నిల్వల నుండి డాలర్లను మార్కెట్లోకి విడుదల చేయడం ద్వారా రూపాయి పతనాన్ని తాత్కాలికంగా అడ్డుకోవచ్చు.

**అనవసర దిగుమతులపై నియంత్రణ** ఇప్పటికే ప్రభుత్వం బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6% నుండి 15%కి పెంచి డాలర్ల ప్రవాహాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఇలాంటి మరికొన్ని విలాసవంతమైన వస్తువుల దిగుమతులను తగ్గించాలి.

**ఎగుమతులకు ప్రోత్సాహం** ఐటీ, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటి ఎగుమతి రంగాలను బలోపేతం చేయడం ద్వారా దేశంలోకి డాలర్ల రాకను పెంచాలి. రూపాయి పతనం ఎగుమతిదారులకు లాభదాయకం **కాబట్టి, దీనిని అవకాశంగా మార్చుకోవాలి.** రూపాయిలోనే అంతర్జాతీయ వ్యాపారం రష్యా, యూఏఈ వంటి దేశాలతో చేసినట్లుగా ఇతర దేశాలతో కూడా డాలర్లతో సంబంధం లేకుండా నేరుగా 'రూపాయి' కరెన్సీలోనే వాణిజ్యం సాగించేలా ఒప్పందాలను విస్తృతం చేయాలి.ప్రస్తుత అంతర్జాతీయ భౌగోళిక-రాజకీయ పరిస్థితులు రూపాయిని కలవరపెడుతున్నప్పటికీ, భారతదేశ స్థూల ఆర్థిక మూలాలు బలంగానే ఉన్నాయి. ముడి చమురు ధరలు అదుపులోకి వచ్చి, అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గితేనే రూపాయి మళ్లీ కోలుకునే అవకాశం ఉంది.

# ప్రకృతికి విశ్వామిత్ర చౌహాన్ చేస్తున్న సేవలు అమోఘం

- విశ్వామిత్ర చౌహాన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు
- మేయర్ మూడు గణేష్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ చెట్లకై నడక అనే నినాదం తీసుకొని తన సొంత ఖర్చులతో వృక్షజాతికి చెందిన మొక్కలను కొనుగోలు చేస్తూ 1444 రోజులుగా ప్రతిరోజు మొక్కలు నాటుతూ విశ్వామిత్ర చౌహాన్ ఏడు వసంతాలు పూర్తిచేసుకుని 8వ వసంతం లో అడుగుపెడుతున్న సందర్భంగా తన పుట్టినరోజు మే 16 కావడంతో వినూత్నంగా సుజాతనగర్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణంలో శనివారం కొత్తగూడెం నగరపాలక మేయర్ మూడ్ గణేష్ తో కలిసి 16 వృక్షజాతికి చెందిన మొక్కలను నాటి ప్రకృతి పట్ల తనకున్న మక్కువను చాటుకున్నాడు అనంతరం కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ అనేది ఒకరి బాధ్యతే కాదు యావత్ సమాజం భాగస్వామ్యం కావాల్సిన సామాజిక యజ్ఞం అని వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తీసుకొని మొక్కలు నాటే యజ్ఞాన్ని ముందుకు తీసుకెళుతున్న విశ్వామిత్ర చౌహాన్ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు అనంతరం చౌహాన్ ను శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లింగం, పిచ్చి రెడ్డి చింతలపూడి శానిటేషన్ అధికారి అశోక్, చౌహాన్ వార్డ్ ఆఫీసర్ రవి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కుల రాములు సుజాతనగర్ సిపిఐ శాఖ నాయకులు బొడ్డు కేశవరావు ఆటో యూనియన్ నాయకులు వీర్ల, మల్లేష్ గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి: సిపిఐ డిమాండ్

**జవహర్‌నగర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**
**ధరలు తగ్గించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం: తోటపల్లి శంకర్ హెచ్చరిక**



**జవహర్‌నగర్,మే 16:(వార్తా ప్రభ)** కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా శనివారం జవహర్‌నగర్ ప్రధాన రహదారిపై మున్సిపల్ ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను తెలియజేశారు. కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగాతోటపల్లి శంకర్, మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను ఇష్టారాజ్యంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, పరోక్షంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు ఈ ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే కేంద్రం.. ఇంధన ధరల నియంత్రణకు ఒక స్థిరమైన విధానాన్ని రూపొందించి మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజాపక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింలు, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఏఐటీయూసీ కాప్రా మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, సిపిఐ నాయకులు అశోక్ చారి, రంగారావు, నరసింహ, డి. మల్లిక, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శని జయంతి వేడుకలు ...

**కొమురం భీమ్ ఆసిఫాబాద్, మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)::** వైశాఖ అమావాస్య సందర్భంగా శని జయంతి వేడుకలను రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలోని శనీశ్వరాలయం ఘనంగా నిర్వహించారు. భక్తులు నువ్వుల నూనెతో తైలాభిషేకాలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం శనీశ్వర హోమం నిర్వహించి హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రెబ్బెన తహసీల్దార్ సూర్య ప్రకాష్ దంపతులు, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సతీమణి పద్మ, వారి కుటుంబ సభ్యులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దేవార వినోద్ మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో శని మహాదశ, అంతర్దశ, అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏలినాటి శని వంటి దశలు ఉంటాయని తెలిపారు. ఈ దశల్లో ఉన్నవారు శనిదేవునికి పరిహార పూజలు, శని హోమాలు నిర్వహించుకోవడానికి ఇది ఎంతో అనుకూలమైన సమయమన్నారు. శని అమావాస్య శనిజయంతి ఒకేరోజు రావడంతో పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

# ప్రజాసేవలో పోరాట వనితకు పదవి!!

- ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి
- ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసిగా కీలక పాత్ర
- బీజేపీ శ్రేణుల్లో హర్షం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 16 (వార్తాప్రభ ప్రతినిధి)** బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమంగా ఎదిగి, ప్రజాసేవలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఆమెకు ఈ పదవి రావడం కష్టానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. 2006 నుంచి 2008 వరకు ఎంపీటీసీగా, 2008 నుంచి 2014 వరకు రామగుండం ఎంపీపీగా, అనంతరం రెండు సార్లు జడ్పిటిసిగా సేవలందిస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారు. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన ఆమె బీసీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. కరోనా కాలంలో ప్రజలకు అండగా నిలిచినందుకు స్థానికులు ఆమెను "కరోనా కాలపు ఝాన్సీ రాణి"గా అభివర్ణించారు. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల పట్ల మమకారం, సేవా దృక్పథమే ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చిందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి-సిపిఐ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం మే 16 (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సుజాతనగర్ సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం సుజాతనగర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలు పెరిగిన ధరలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక జీవనాధారం కష్టంగా మారిందన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థలకు లాభాలు దోచు పెట్టేందుకు సామాన్య ప్రజలపై భారం మోపుతుందని మండిపడ్డారు పెరిగిన ధరలతో రవాణా చార్జీలు పెరగడం వలన నిత్యవసర సరుకులు కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకడంతో పేదల బతుకులు గుదిబండగా మారిందన్నారు మోడీ ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు లావుడియా, గోపి టౌన్ సెక్రటరీ బొడ్డు,కేశవరావు సిపిఐ మండల నాయకులు దండు నాగేశ్వరరావు గడ్డం రాజేందర్ వీర్ల లింగేష్ ముఖరా కృష్ణ వంగ కృష్ణ సిపిఐ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

## విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ )** నియోజకవర్గం నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో సుమారు రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవన నిర్మాణానికి శనివారం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామ ప్రజలు విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ క్లినిక్ మంజూరు దశ వరకు వెళ్లినప్పటికీ చివరి దశలో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భవన నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం గ్రామస్థులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించడంతో పాటు ప్రసవానంతరం చిన్నారులకు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు కూడా ఇక్కడే వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే 14 సంవత్సరాలు దాటిన బాలికలకు ప్రభుత్వం సుమారు రూ.20 వేల వ్యయంతో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తున్నదని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కల్పిస్తున్న సేవలను గుర్తించి గ్రామ ప్రజలంతా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అన్ని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరు సాంబశివరావు, డా. నీలిమ , చింతోటి సాంబశివరావు, మన్నేపల్లి వినయ్, సూరంపల్లి అప్పారావు, ప్రభుదాస్, కొంకపాక వెంకట నరసయ్య, కాట్ర అప్పారావు, ఎంపీటీసీ అబ్బూరి నాగమణి, కోరంపల్లి నాగేశ్వరరావు, కొత్తపల్లి శ్రీరాంబ్రహ్మం, చెరుకుమల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

● ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా దర్బార్ ● ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజా సమస్యలు
● 55వ డివిజన్ ప్రజాదర్బార్లో ప్రజల నుంచి అర్జీలు తీసుకున్న నాగుల్ మీరా ఎంఎస్ బేగ్





**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్లో ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, గ్రంథాలయ చైర్మన్ ఎం ఎస్ బేగ్ పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల దగ్గర నుండి లేరుగా సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లాంటి కార్యక్రమాలను విజయవాడ పార్లమెంట్లో అమలు చేస్తున్న ఎంపీ కేశినేని చిన్నికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజానీకానికి ఎక్కడికి వెళ్లాలో తెలియక అధికారులు చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో ప్రజాదర్బార్ లాంటి కార్యక్రమం ప్రతి డివిజన్లో ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు నాయకులు స్థానిక అధికారులు ఒకే చోట ఉండడంతో ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవ్వడానికి దోహదపడతాయని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు పెన్షన్లు గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు రేషన్ కార్డులు ఇలా అనేక సమస్యలతో రావడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం పెన్షన్ల పైన తీసుకొచ్చే కొత్త పాలసీ పైన వారికి సమాచారం ఇచ్చి అన్ని విధాల వారికి భరోసా ఇచ్చి ఈ వివరాలన్నీ కూడా కొత్త పెన్షన్స్ లో లో వచ్చే విధంగా చూస్తామని వారికి భరోసా కల్పించారు జీవో నెంబర్ 30 ద్వారా విజయవాడ ప్రజానీకానికి గొప్ప శుభవార్త ఎంపీ చిన్ని తెలిపారని వారు ఇరువురు అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా గ్రంథాలయా చైర్మన్ ఎంఎస్ బేగ్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కొట్టేటి హనుమంతరావు జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణరావు క్లస్టర్ ఇంచార్జ్ ధనేకుల సుబ్బారావు డివిజన్ అధ్యక్షుడు జహీద్ నాయకులు రేష్మ వద్దాది రవి, మల్లీశ్వరి పార్వతి ఎర్రంశెట్టి పద్మ ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు చైతన్య మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాధవ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్సర్ తెలుగు మహిళా అధ్యక్షురాలు నసీమా నాయకులు దుర్గ శాంతి బుజ్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎండ్రిన్ డబ్బాతో పోలీస్ స్టేషన్‌కు మహిళ...

**మచిలీపట్నం రూరల్ స్టేషన్ లో ఘటన.**



**మచిలీపట్నం మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఓ మహిళ ఎండ్రిన్ డబ్బాతో పోలీస్ స్టేషన్‌కు రావడం తీవ్ర కలకలం రేపింది. పల్లె తుమ్మలపాలెం గ్రామానికి చెందిన తిరుపతమ్మ అనే మహిళ చేతిలో ఎండ్రిన్ డబ్బాతో స్టేషన్‌కు రావడంతో అక్కడ ఉన్న పోలీసులు, స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే పరిస్థితిని గమనించిన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మహిళ వద్ద ఉన్న ఎండ్రిన్ డబ్బాను వెంటనే స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను ప్రశాంతంగా మాట్లాడించి సమస్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ తన కుటుంబ పరిస్థితిని పోలీసులకు వివరించింది. తన భర్త నిత్యం మద్యం సేవించి ఇంట్లో గొడవలు సృష్టిస్తున్నాడని, ఇంట్లో సామగ్రిని ధ్వంసం చేయడంతో పాటు తనపై దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. భర్త వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపింది. మహిళ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఆమె భర్తను స్టేషన్‌కు పిలిపించి ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. కుటుంబ వివాదాలు తీవ్ర రూపం దాల్చకుండా పోలీసులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## నైరూప్య చిత్రకారుడు అలెక్స్ ఇక లేరు



**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రఖ్యాత నైరూప్య చిత్రకారుడు, ఆంధ్రజ్యోతి విశ్రాంత ఉద్యోగి, అంతర్వాణి క్రీస్తుసువార్త మాసపత్రిక వ్యవస్థాపకుడు మద్దాల జేమ్స్ అలెగ్జాండర్ అలియాస్ అలెక్స్ శనివారం విజయవాడలో కన్నుమూశారు. అలెగ్జాండర్ కొంతకాలంగా ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన వయసు 70 సంవత్సరాలు. అలెగ్జాండర్ ఆంధ్రజ్యోతిలో పేజీ లే అవుట్ ఆర్టిస్టుగా, చిత్రకారుడిగా చాలాకాలం పని చేసి పదవీ విరమణ పొందారు. ఆయనకు భార్య శ్రీలక్ష్మి, నిఖిలేష్, తేజ, రాకేష్ ముగ్గురు కుమారులు వున్నారు. తేజ ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కొడుకు రాకేష్ ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా ఉద్యోగం సంపాదించుకున్నాడు. అలెగ్జాండర్ కుటుంబం కొంతకాలం క్రితం బుడమేరు వరదల్లో సర్వస్వం కోల్పోయి చాలా ఇబ్బందులు పడింది. అలెగ్జాండర్ అనేక కవితా సంపుటాలకు, సంకలనాలకు ముఖచిత్రాలు గీశారు. యాబ్ స్ట్రాక్ ఇమేజెస్ గీయడంలో అలెగ్జాండర్ తిరుగులేని చిత్రకారుడిగా పేరు సంపాదించుకున్నాడు. చాలామంది కవులు తమ కవితలకు అలెక్స్ చేత బొమ్మ గీయించుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తుంటారు. అలెక్స్ మృతికి కలిమిశ్రీ, బెల్లంకొండ శివాజీ, చిత్రకారులు పి. చిదంబరం, కళాసాగర్,ఫ డా. రావెళ్ల, కవి, అనువాదకుడు పి.శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు, రచయిత యేమినేని వెంకట రమణ, పలువురు కవులు, చిత్రకారులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## మచిలీపట్నంలో మైనర్ బాలిక వేధింపుల ఘటన.

**వివాహితుడిపై కేసు నమోదు.**



**మచిలీపట్నం మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై వేధింపులకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. నిజాంపేటకు చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ బాలిక పట్ల వివాహితుడు అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. బాలిక అద్దెకి ఉంటున్న ఇంటి యజమాని అల్లుడు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులు ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, బాలికను పలుమార్లు ఇబ్బందులకు గురిచేస్తూ అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ఇటీవల జరిగిన ఘటనతో భయాందోళనకు గురైన బాలిక విషయం ఇంట్లో తల్లికి చెప్పడంతో తల్లిదండ్రులు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేసిన పోలీసులు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే విధంగా దర్యాప్తు చేస్తున్నారు.

## సమతుల్య ఎరువుల వాడకంతోనే భూసార పరిరక్షణ

**- పోచవరంలో కేవీకే అవగాహన సదస్సు**



**వత్సవాయి మే 16 (వార్తప్రభ)**మండలం పోచవరం గ్రామంలో మే 16న డా. కె.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం (గరికపాడు) సీనియర్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ ఎం. రవి కిషోర్ మార్గదర్శకత్వంలో సమతుల్య ఎరువుల వాడకం, భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచ యుద్ధ పరిస్థితుల దరిమిలా కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీల కోసమే ఏకంగా రూ. 1.67 లక్షల కోట్ల భారాన్ని భరిస్తున్నందున రైతులు ఎరువుల వినియోగంలో అత్యంత జాగ్రత్త వహించి వృథాను అరికట్టాలని కోరారు. రసాయన ఎరువుల మితిమీరిన వాడకంతో భూసారం క్షీణిస్తుందని, నేలలో లభ్యంకాని పోషకాలను కరిగించి సహజసిద్ధంగా మొక్కలకు అందించే జీవ ఎరువుల వాడకాన్ని తప్పనిసరిగా పెంచాలని ఆయన సూచించారు. పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల నేలలోని కోట్లాది మేలుచేసే సూక్ష్మజీవులు నశించి భూమి నిర్జీవంగా మారుతుందని హెచ్చరిస్తూ, మొక్కజొన్న వ్యర్థాలను కాల్చకుండా రోటవేటర్‌తో భూమిలో కలియదున్ని లేదా వేస్ట్ డీకంపోజర్ వాడి సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. చివరగా కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త (పంటల ఉత్పత్తి) డాక్టర్ పి.ఎన్. శివప్రసాద్ పొలంలో మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శన చేసి, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమానికి విశేష స్పందన



**ఆత్మకూరు మే 16 (వార్తాప్రభ)** ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదును పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు చుంచులూరు పంచాయతీ లోని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలలో చదవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని దీనితో పాటుగా ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు ఇతర విద్యా సామాగ్రి మధ్యాహ్నం భోజనం తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. దీనిపై తల్లిదండ్రులు స్పందిస్తూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విజయభాస్కర్ చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్నయ్య గంగపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రాజుపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి ఉపాధ్యాయులు డి.వి. రమణయ్య పెంచలరావు మల్లికార్జున స్వామి తిరుపాలు రహిమ ప్రసాద్ రాజేంద్ర కుమార్ శ్రీనివాసులు సి.ఆర్.ఎం.టి కస్తూరయ్య పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత జగ్గయ్యపేటకై కదలిరండి స్వర్ణాంధ్ర

**- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ఎమ్మెల్యే**



**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ)** పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక రైతు బజార్‌లో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర విచ్చేశారు. రైతు బజార్‌కు వచ్చిన వినియోగదారులకు, వ్యాపారులకు ప్లాస్టిక్ మహమ్మారి వల్ల కలిగే నష్టాలపై వారు స్వయంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలందరితో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ మన జగ్గయ్యపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చడం మన అందరి బాధ్యత. ప్లాస్టిక్ అనేది మన ఆరోగ్యానికే కాదు, మన భూమికి, పర్యావరణానికి ఒక పెద్ద శాపంలా మారింది. మనం వాడి పారేసే ఒక్క ప్లాస్టిక్ కవర్ వందల సంవత్సరాలైనా భూమిలో కరగదు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమై, భవిష్యత్ తరాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ముఖ్యంగా కూరగాయల మార్కెట్లకు, రైతు బజార్లకు వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే జూట్ బ్యాగులు (గోనె సంచులు) లేదా కాటన్ (బట్ట) సంచులను తెచ్చుకోవాలి. వ్యాపారులు కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలి. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. జగ్గయ్యపేటను రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని పిలుపునిచ్చారు.

**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ**మున్సిపాలిటీ తరపున పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాం. కానీ, ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు. ప్లాస్టిక్ వాడకం వల్ల డ్రైనేజీలు పూడుకుపోయి, దోమలు పెరిగి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. కూరగాయలు, నిత్యావసర వస్తువుల కోసం ప్లాస్టిక్ సంచులను వాడటం తక్షణమే ఆపాలి. పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయ సంచులను అలవాటు చేసుకోవాలి. ఇకపై పట్టణంలో ప్లాస్టిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి జగ్గయ్యపేటను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలి అని కోరారు. సమాజ హితం కోరి సామూహిక ప్రతిజ్ఞ అనంతరం ఎమ్మెల్యే , చైర్మన్ రైతు బజార్‌లోని ప్రతి దుకాణాన్ని సందర్శించి ప్లాస్టిక్ నియంత్రణపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు బజార్ ఆవరణలో చేరిన వందలాది మంది ప్రజలు, వ్యాపారులతో కలిసి నాయకులు, అధికారులు అంతా మమేకమై మేము ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రిస్తాం పర్యావరణాన్ని కాపాడుతాం అంటూ చేతులు చాచి గట్టిగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ దృశ్యం అక్కడి వారిలో ఎంతో స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,రైతు బజార్ ఈవో (ఎస్టేట్ ఆఫీసర్) ,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు,పట్టణ ముఖ్య నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,మున్సిపల్ సిబ్బంది, రైతు బజార్ వ్యాపారులు మరియు జగ్గయ్యపేట ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇబ్రహీంపట్నంలో బడి పిలుస్తోంది విద్యారథం ప్రచారం



**ఇబ్రహీంపట్నం, మే 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** బడి పిలుస్తోంది విద్యారథం ప్రచారం శనివారం ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లి గ్రామాలలో జరిగింది. జడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కాంప్లెక్స్ పాఠశాలలకు వెళ్లి బడి బయట పిల్లలను బడికి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి సాంబశివరావు, ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలో ఉండాలని పాఠశాల . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటుపల్లి నందు ప్రారంభమై, తుమ్మలపాలెం,ఇబ్రహీంపట్నం, కొండపల్లి,వెస్ట్ ఇబ్రహీంపట్నం, జూపూడి,మూలపాడు, త్రిలోచనాపురం,కేతనకొండ, కాచవరం, దొనబండ, కొటికలపూడి గ్రామాల మీదుగా ర్యాలీ సాగింది. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదూరుపల్లి జడ్పీ హైస్కూల్ లో కిశోరి వికాసం





**చేజర్ల మే 16 (వార్తాప్రభ)** ఆదురుపల్లిలోని జడ్పీ హైస్కూల్ నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్మకూరు ప్రాజెక్ట్ పరిధిలోని చేజర్ల మండలం ఆదూరుపల్లి జడ్పీ హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. నెల్లూరు జిల్లా ఐసిడిఎస్ పీడీ శ్రీమతి బి.హేనా సుజన్ సూచనల మేరకు ఆత్మకూరు ప్రాజెక్ట్ సీడీపీఓ పి.సునీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ బాల బాలికలకు హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎడ్యుకేషన్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ మెన్స్ట్రువల్ హైజీన్ బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 112, 181 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తాము అర్థం చేసుకున్న విషయాలను స్వయంగా వివరిస్తూ చురుకుదనాన్ని ప్రదర్శించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు వివిధ గ్రూప్ యాక్టివిటీలు ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నుండి సెంటర్ అడ్మిన్ ఎస్.కె.షహనాజ్ మరియు కేస్ వర్కర్లు జి.సాధన పి.శారదా పాల్గొని కిషోర్ వికాసానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదురుపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎమ్.పద్మ అంగన్వాడి కార్యకర్తలు ఆదురుపల్లి సచివాలయం ఎం ఎస్ కే వి.లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## డెంగ్యూకు చెక్... ప్రజల్లో అవగాహన పెంచే దిశగా నివారణ దినోత్సవం



**మచిలీపట్నం మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 11వ జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారైన డాక్టర్ పి యుగంధర్ శనివారం ర్యాలీని ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తిలో చెందే అవకాశము ఉందని ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసరాలలో గాని చుట్టుప్రక్కలు గాని నీటి నిల్వలు లేకుండా చూసుకోవటమే డెంగ్యూ నివారణకు ముఖ్యమని సూచించారు. ఇందుకు గానూ నీటి నిల్వలు చెక్ చేయడం, క్లీన్ చేయటం, కవర్ చేయటం ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా మలేరియా అధికారి బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ దోమలు పుట్టకూడదని దోమలు కుట్టకుండగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారానికి ఒకసారి ఇంటి పరిసరాలను డ్రైడేగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అభినందనలు



**సంగం మే 16(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం ఎంపీడీఓ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎస్ ఎస్ సి లో మండల స్థాయిలో మంచి ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ షాలెట్ డిప్యూటీ డీఈఓ జానకీ రామ్ ఎంఈఓ మల్లయ్య అపాస్ జిల్లా నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యలు హక్కుల పోరాటాలే కాకుండా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల యొక్క ప్రతిభను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపాస్ రాష్ట్ర నాయకులు చక్రపాణి నాయకులు సురేంద్ర రెడ్డి,ప్రభాకర్ రెడ్డి దశయ్య ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి



**పెనుగంచిప్రోలు, వత్సవాయి, మే 16( వార్త ప్రభ )** వత్సవాయి మండలం పెద్ద మోదుగు పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న .బి.నరసింహారావు కి ఒక్కసారిగా గుండెపోటు రావటంతో కుప్పకూలిపోయాడు .శనివారం విధుల్లో భాగంగా అధికార ఆదేశాలు మేరకు యాప్ లో ఫోటోలు తీస్తుండగా ఒక్కసారి గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన అక్కడ ఉపాధి హామీ పనిచేసే వారు నరసింహారావుని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందారని డాక్టర్లు నిర్ధారించారు.

## మత్తు ఇచ్చి కాళ్లు.... చేతులు కట్టేసి.... నేపాలి ముఠా... కీలక నిందితుల అరెస్ట్.

**చోరీ కేసును చేదించిన జవహర్ నగర్ పోలీసులు.**




**జవహర్ నగర్, మే 16:(వార్తా ప్రభ)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మే 12వ తేదీన జరిగిన వృద్ధ దంపతుల ఇంట్లో జరిగిన చోరీ కేసును జవహర్ నగర్ పోలీసులు చేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలి ముఠాలోని కీలక నిందితులను అరెస్టు చేశారు. ఈనెల 12వ తేదీన జరిగిన చోరీలో నేపాలి దంపతులు మమత రమేష్ తో పాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారు వెండి నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలి ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. ఈనెల 12వ తేదీన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ గోల్ఫ్ ఎంక్లేవ్ లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీమోహన్ (68 )భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో నమ్మకంగా పనికి కుదిరిన నేపాలి దంపతులు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాల్ నుండి మమత రమేష్ ను రప్పించారు. అర్ధరాత్రి దాటాక ఇంటి యజమానులు మురళీధర్ విజయలక్ష్మి దంపతులను కట్టేసి మత్తుమందు ఇచ్చి చోరీకి పాల్పడ్డారు. దాదాపుగా 65 తులాల బంగారం 15 కిలోల వెండితో పాటు 30 వేల నగదు మూడువేల డాలర్లతో నేపాలి ముఠా పరారైన సంగతి విధితమే

## అభివృద్ధి కి ఆమడ దూరంలో..... అభివృద్ధి కి నోచుకోని దేవుడి మాన్యం

***3 కౌన్సిలర్ల నివాసం ఉన్న వార్డు రోడ్లు డ్రైనేజీలు లేక ప్రజల ఇక్కట్లు***

***దేవుడు మన్యం సాకుతో అభివృద్ధి ఆపటం అర్థరహితం***





**ఇబ్రహీంపట్నం, మే 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణ పరిధిలోని ఫెర్రీ దేవుడి మాన్యం ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ఫెర్రీ లోని అన్ని ప్రాంతాలను పాలకులు అభివృద్ధి చేస్తున్నా.. దేవుడిమాన్యం అభివృద్ధిని మరిచిపోయారని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికీ కచ్చా రోడ్లు, కచ్చా డ్రెయిన్లతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. దేవుడిమాన్యం ఉన్న వార్డులోనే మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మరో ముగ్గురు కౌన్సిలర్ లు నివసిస్తున్నారని, అయినా ఈ ప్రాంతం అభివృద్ధిపై దృష్టి సారించడం లేదంటున్నారు. దేవుడిమాన్యం సాకుతో అభివృద్ధి చేయకుండా వదిలేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు దేవుడు మాన్యాలలో అభివృద్ధి జరగలేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం స్పందించి ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించి వెతలు తీర్చాలని కోరుతున్నారు.

## జీతాల కోసం కాంటాక్ట్ కార్మికుల నిరసన

**నెల సగం గడిచిన జీతాల కోసం ఎదురుచూపులు**



**ఇబ్రహీంపట్నం,మే 16(వార్తా ప్రభ ప్రతినిధి):**నార్ల తాతారావు ధర్మల్ పవర్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి 16 వ తారీకు వచ్చినప్పటికీ కూడా వేతనాలు చెల్లించలేదని పాలన భవనం వద్ద నిరసనలకి దిగారు కార్మికులు. వేతనాలు చెల్లి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రికార్డు ఉత్పత్తి సాధించామని ప్రగల్బాలు పలుకుతున్న అధికారులు కార్మికుల కడుపు కోత మాత్రం తీర్చలేకపోతున్నారు.ఎస్ ఈ ఎ డి ఎం కార్మికులతో చర్చించి వెంటనే జీతాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వేతనాలు చెల్లించే వరకు నిరసన విరమించేది లేదని కార్మికులు తేల్చి చెప్పడంతో వెంటనే కాంట్రాక్టర్లతో సంప్రదింపులు ప్రారంభించారు. ప్రతి నెల ఇదే కొనసాగితే పోరాటం చేయగ తప్పదని కార్మికులు తేల్చి చెప్పారు.

## తేనేటిగల దాడిలో వ్యక్తి మృతి



**సంగం మే 16 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం పెరమన గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. తేనెటీగల దాడిలో వెంకట రమణయ్య (35) అనే వ్యక్తి మృతి చెందారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెట్రోల్, డీజిల్ భారాలు నిరసిస్తూ సిపిఎం వినూత్న నిరసన..

- తాళ్లతో ఆటో ట్రక్కు లాగి నిరసన వ్యక్తం..
- పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు రద్దు చేయాలి..
- సిపిఎం నేత బి.సత్యబాబు కేంద్రాన్ని డిమాండ్..




**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరలను రద్దు చేయాలంటూ సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. చమురు నిల్వలు నిక్షేపంగా ఉన్నాయని ప్రజలపై భారాల మోపమంటూ ప్రగల్బాలు పలికిన మోదీ సర్కార్ ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్ బాంబు పేల్చిందంటూ ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్, సిఎన్జి ధరల పెంపు నిరసిస్తూ శనివారం సిపిఎం పశ్చిమ నగర శాఖ ఆధ్వర్యంలో వన్ టౌన్ లో ఆ పార్టీ నేతలు వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు ఆధ్వర్యంలో వన్టౌన్ వీధులలో తాళ్లతో ఆటో ట్రక్కు లాగుతూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను దగా చేశారని ధ్వజమెత్తారు. ప్రజలపై భారాలు మోపమంటూనే ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. నిత్యవసర వస్తువులు చమురు, గ్యాస్ ను పేద, సామాన్యులు కొనలేని స్థితికి తీసుకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ ఆదేశిస్తే మోడీ పాటించే పరిస్థితికి దేశ ప్రజలను తీసుకువెళ్లారంటూ కేంద్రంపై విరుచుకుపడ్డారు. మోదీ కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ ప్రజలపై భారాలు మోపటమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. కృష్ణ, గోదావరి కేజీ బేసిన్లో అపార చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయని వాటిలో 50% ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.రాష్ట్రానికి కేజీ బేసిన్లో 50% వాటా ఇస్తే గ్యాస్ చమురు ధరలు 50% తగ్గి, సగం ధరకే లభిస్తాయని గుర్తు చేశారు. పెంచిన పెట్రోల్, గ్యాస్ ధరలను రద్దు చేయని పక్షంలో ప్రజా పక్షాన నిలిచి ఎన్డీఏ సర్కార్ ను పెంచిన పెట్రోమంటల్లో కాలి బూడిద అయ్యేలా చేస్తామంటూ హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో సిపిఎం నేతలు కే సూరిబాబు, జి వెంకట్రావు,. పి రాజు, ఎండీ మస్తాన్, ముఠా క నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ ప్రక్షాళనకు రూ.5.60 కోట్లు భారీ కేటాయింపు

**- ఎమ్మెల్యే తాతయ్య, చైర్మన్ రాఘువేంద్ర చారిత్రాత్మక ప్రకటన**



**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ )** పట్టణ నడిబొడ్డున ఎన్నో ఏళ్లుగా ప్రజలను పీడిస్తున్న 'ఎర్ర కాలువ' సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎర్ర కాలువ ఆధునికీకరణ, ప్రక్షాళన మరియు ఇరువైపులా పటిష్టమైన రక్షణ గోడల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపాలిటీ ద్వారా రూ. 5 కోట్ల 60 లక్షల భారీ నిధులను కేటాయించింది. శనివారం జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మరియు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఈ నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంపై పట్టణ ప్రజలు, ముఖ్యంగా కాలువ చుట్టుపక్కల నివసించే ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) భావోద్వేగంగా మాట్లాడుతూఎర్ర కాలువ పక్కన నివసించే ప్రజలు పడుతున్న నరకయాతన నాకు బాగా తెలుసు. దశాబ్దాలుగా ఈ కాలువలోని మురికి నీరు, పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన దుర్వాసన వస్తోంది. దోమల బెడదతో చిన్న పిల్లలు, వృద్ధులు తరచూ డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. వర్షాకాలం వస్తే కాలువ ఉప్పొంగి ఇళ్లలోకి మురికి నీరు చేరి ప్రజలు రాత్రంతా నిద్రలేని గడుపుతున్నారు. ఈ దయనీయ స్థితిని మార్చాలని నేను గట్టిగా సంకల్పించాను.మన జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి, అలాగే మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వారు తక్షణమే స్పందించి రూ. 5.60 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో ఎర్ర కాలువను పూర్తిగా ప్రక్షాళన చేసి, పూడికతీత పనులు చేపట్టి, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇరువైపులా ఆధునిక రక్షణ గోడలు (రిటైనింగ్ వాల్స్ ) నిర్మిస్తాం. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చిన మన ముఖ్యమంత్రి కి, మున్సిపల్ శాఖ మంత్రి కి జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల తరపున నా హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ రూ. 5.60 కోట్ల నిధులతో ఎర్ర కాలువ ముఖచిత్రం మారిపోనుంది. అయితే, ప్రభుత్వం ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా ప్రజల సహకారం లేకపోతే ఈ ప్రాజెక్ట్ అనుకున్న ఫలితాన్ని ఇవ్వదు. కాబట్టి కాలువ చుట్టుపక్కల ఉన్న ప్రజలకు నా విన్నపం ఒక్కటే. దయచేసి ఎర్ర కాలువలోకి ఎలాంటి చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు విసిరేయకండి. పరిశుభ్రతను దైవంగా భావించండి.మీ మీ ఇళ్ల నుంచి వచ్చే డ్రైనేజీ (మురికి) నీటిని నేరుగా కాలువలోకి వదలకుండా, మున్సిపాలిటీ నిర్దేశించిన అంతర్గత డ్రైన్ల ద్వారానే బయటకు పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలి. ఈ మహత్కార్యంలో జగ్గయ్యపేట పట్టణ మున్సిపాలిటీ అధికారులకు, సిబ్బందికి ప్రజలంతా పూర్తి స్థాయిలో సహకరించాలి. మన పట్టణాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇదొక సువర్ణావకాశం అని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య ప్రత్యేక చొరవతోనే ఈ నిధులు సాధ్యమయ్యాయని, జగ్గయ్యపేట చరిత్రలో ఇదొక మైలురాయిగా నిలిచిపోతుందని మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు కొనియాడారు. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలిచి, యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు.ఈ మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, మరియు ఎర్ర కాలువ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా హర్షధ్వానాలు చేశారు.

## శ్రీ దుర్గ గుడి పాలకమండలి, ఈవో నిర్లక్ష్య వైఖరిపై మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు తీవ్ర ధ్వజం

**● ఇంద్రకీలాద్రిపై రౌడీయిజం.. భక్తుల సొమ్ముతో పప్పుబెల్లాల పంపకాలు: ● దుర్గ గుడి ఈవో, పాలకమండలిపై కర్నాటి రాంబాబు ఫైర్! ● దుర్గమ్మ గుడిలో ఘోరం:బాత్రూమ్‌లో 3 రోజులు శవం కుళ్ళుతున్నా పట్టించుకోని శానిటేషన్ ఏజెన్సీ.. ● అమ్మవారి సన్నిధిలో మహిళల భద్రత గాల్లోనే.. బాత్రూమ్‌లో వీడియో క్లిప్పింగ్స్ కలకలం**

**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత రెండు సంవత్సరాలుగా పాలకమండలి,ఈవో తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని,వారి వైఫల్యాల వల్లే భక్తుల భద్రత గాల్లో కలిసిందని దేవస్థానం మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శనివారం నాడు స్థానిక బ్రాహ్మణ వీధిలో గల వైస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం రాంబాబు మాట్లాడుతూ నిన్న గుంటూరుకు చెందిన చిన్నారి స్నేహ తన తల్లిదండ్రులతో కలిసి మెట్లపూజ మార్గంలో వస్తుండగా,పైనున్న స్లాబ్ పెచ్చులు ఊడి తలపై పడి తీవ్ర రక్తస్రావమైందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదం జరిగిన మార్గంలో కనీసం ఈవో కానీ,పాలకమండలి చైర్మన్,సభ్యులు కానీ వెళ్లి పర్యవేక్షించిన దాఖలాలు లేవని మండిపడ్డారు.దేవస్థానంలో ఇద్దరు డాక్టర్లను అందుబాటులో ఉంచామని ఈవో చెబుతున్నప్పటికీ,ప్రమాదం జరిగిన సమయంలో వారు అందుబాటులో లేకపోవడంతో,అక్కడ ఉన్న కంపౌండర్,నర్సులతోనే చిన్నారికి కుట్లు వేయించాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు.వీకెండ్స్ లో 50 వేల నుండి 70 వేల మంది వరకు భక్తులు వస్తుంటే,కనీసం అంబులెన్స్,డాక్టర్లను అందుబాటులో ఉంచాలనే కనీస బాధ్యత కూడా పాలకులకు లేదని,గాయపడిన చిన్నారికి మెరుగైన వైద్యం అందించి,ఆ ఖర్చులన్నింటినీ దేవస్థానమే భరించాలని డిమాండ్ చేశారు.ఆలయంలో శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని కర్నాటి రాంబాబు ఆరోపించారు.గత 2014 చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఆయన బంధువు,బినామీ అయిన భాస్కర్ నాయుడికి చెందిన "పద్మావతి శానిటేషన్ ఏజెన్సీ" కి ఏడు మేజర్ దేవాలయాల శానిటేషన్ కాంట్రాక్టును కట్టబెట్టారని భక్తుల సొమ్మును దోచుకోవడానికే ఈ ఏర్పాట్లు చేశారని విమర్శించారు.అనంతరం 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే,భాస్కర్ నాయుడు చేసిన అవినీతి,శానిటేషన్ దందాలపై కమిటీ వేసి,ఆ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టి రివర్స్ టెండరింగ్ విధానాన్ని తీసుకొచ్చామని గుర్తుచేశారు.తమ ప్రభుత్వ హయాంలో 2019 నుండి 2024 వరకు కేవలం 157 మంది సిబ్బందితోనే,ఎక్కడా చిన్న మచ్చ లేకుండా రెండు పూటలా అత్యంత అద్భుతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించామని స్పష్టం చేశారు.కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాగానే అదే పాయింట్స్,అదే ఆలయానికి సిబ్బంది సంఖ్యను 157 నుండి 194 కి పెంచేసి,అదనంగా మరో 80 మందిని పెంచేందుకు అప్రూవల్ ఇస్తూ భక్తుల సొమ్మును పప్పుబెల్లాల్లా దోచిపెడుతున్నారని మండిపడ్డారు.ఇంతమంది సిబ్బంది ఉన్నా,కనకదుర్గ నగర్ బాత్రూంలో మూడు రోజుల పాటు శవం కుళ్ళిపోతున్నా గుర్తించలేని దారుణ స్థితిలో పద్మావతి ఏజెన్సీ ఉందని,తక్షణమే ఈ ఏజెన్సీకి ఇచ్చిన టెండర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల,ముఖ్యంగా మహిళల భద్రత పూర్తిగా శూన్యమైందని కర్నాటి రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు.ఫోర్త్ ఫ్లోర్ మహిళల బాత్రూమ్స్ లోకి ఒకడు దూరి వీడియో క్లిప్పింగ్స్ తీస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఈవో కేవలం ఫొటోలకు పోజులివ్వడానికే పరిమితమయ్యారని చైర్మన్ మరియు ఆయన కుమారుడు అధికారులను,సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.మొన్నటి కుంభాభిషేకం సమయంలో సాంప్రదాయ దుస్తులలో రావాలని రూల్స్ మాట్లాడినందుకు "వేణు" అనే జూనియర్ అసిస్టెంట్ పై చైర్మన్ కొడుకు భౌతిక దాడికి దిగడం రౌడీయిజానికి పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే అంతరాలయంలోకి నిబంధనలకు విరుద్ధంగా తమ అనుచరులను తోసుకుంటూ వెళుతుండగా అడ్డుకున్నందుకు,బీసీ సామాజిక వర్గానికి చెందిన టెంపుల్ సూపర్డెంట్ చందు శ్రీనివాస్ ని విధులనుండి పక్కకు తప్పించడం దారుణమన్నారు.గతంలో తాము చైర్మన్ గా ఉన్నప్పుడు ప్రతి విభాగానికి ఒక పాలకమండలి సభ్యుడిని నియమించి పర్యవేక్షించేవాళ్లమని,ప్రస్తుతం ఇంద్రకీలాద్రిపై పర్యవేక్షణే కరువైందని విమర్శించారు.శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని కర్నాటి రాంబాబు ధ్వజమెత్తారు.గతంలో తాము నెలకు 35 లక్షల రూపాయల బడ్జెట్ తో కార్మికులకు రూ11,800 చొప్పున వేతనం ఇచ్చేవాళ్లమని,ప్రస్తుతం బడ్జెట్ ను 49 లక్షల రూపాయలకు పెంచినప్పటికీ,కార్మికులకు ఇచ్చే వేతనాన్ని రూ10,500 కి తగ్గించి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.భక్తులు పవిత్రంగా భావించే దుర్గా ఘాట్ లో కనీసం మహిళలకు డ్రెస్ చేంజింగ్ రూమ్స్,వాష్ రూమ్స్ సరిగ్గా లేవని,ఘాట్ లో వ్యర్థాలు,ప్లాస్టిక్ కవర్లు,కుళ్ళిన బట్టలు పేరుకుపోయి అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖతో పూడిక తీయించి ఘాట్ ను శుభ్రంగా ఉంచేవాళ్లమని గుర్తుచేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి,అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన భాస్కర్ నాయుడిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని,లేనిపక్షంలో భక్తులను కలుపుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై జరిగిన అవకతవకలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కర్నాటి రాంబాబు హెచ్చరించారు.రానున్న రోజుల్లో ద్వారకా తిరుమల,సింహాచలం,కాణిపాకం,శ్రీశైలం వంటి మిగతా ఆరు ప్రధాన దేవాలయాలను కూడా తాము సందర్శిస్తామని,అక్కడ జరుగుతున్న శానిటేషన్ అవినీతిని,మస్టర్ల అక్రమాలను కూడా ప్రజల ముందు ఉంచుతామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## ఇంధన ధరల పెంపుతో సామాన్యులపై భారం

**మానకొండూరు మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం జాతీయ రహదారిపై సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ఆటోను తాళ్లతో లాగుతూ వినూత్న రీతిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.సమ్మయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో మాత్రం పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం భారీ పన్నులు విధిస్తూ ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు.పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను రద్దు చేయాలని ఆందోళన.



**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ )** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో శనివారం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ఎన్ డి ఎ ప్రభుత్వం పెట్రోల్ పై 3.30పై, డీజిల్ పై 3.14పై పెంచింది. ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ లీ 112.50పై, డీజిల్ రూ.101 చేరింది. దీనివలన అన్ని రంగాలపై ఈ ప్రభావం పడుతుందని, ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరిగిపోతాయి. రైతాంగం దెబ్బతింటుంది. రవాణా రంగం కుదేలవుతుంది. నిన్నటి వరకు 5 రాష్ట్రాల ఎన్నికలు ముందు ఒక్క నయాపైసా పెట్రోల్, డీజిల్ పై పెంచబోమని మోడీ, బీజేపీ హామీ ఇచ్చింది. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడం అయిపోగానే ధరలు పెంచి ప్రజలకు నమ్మక ద్రోహం చేసింది. పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితులను అడ్డం పెట్టుకుని మోడీ ప్రభుత్వం ఈ కుట్రలు పన్నుతుంది. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు రద్దు చేయాలి, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గేంత వరకు సిపిఎం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ళ శేషు, వివి రాంప్రసాద్, కె వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ తేజ, ఎస్ రామనాథం, కె సుబ్బారావు, షేక్ మీరా సాహెబ్, దంతాల నరేంద్ర, కె రామకృష్ణ, టి ఫణిధర్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు గిట్టుబాటు కోసం రైతులు నిరసన





**ఆత్మకూరు మే 16 (వార్తాప్రభ)** డీసీ పల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం నాయకులు మద్దతు తెలుపగా పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ రెండేళ్లుగా పొగాకుకు సరైన ధర లేక పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా 250కి మించి ధర పలకడం లేదని 300 దాటితేనే తమకు గిట్టుబాటు ధర లభిస్తుందని వెంటనే రైతులకు న్యాయమైన ధర కల్పించాలని కోరారు. అనంతరం డి సి పల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ రైతులతో మాట్లాడి మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నిచ్చన లేని నెహ్రూ విగ్రహం

**ఏర్పాటు చేస్తామని మర్చిపోయిన మున్సిపల్ అధికారులు**



**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ)** పట్టణంలోని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి నిచ్చన లేక జయంతి, వర్ధంతి, స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే వంటి ముఖ్యమైన రోజులలో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ అధికారులు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నెహ్రూ విగ్రహానికి ఇరువైపులా ఉన్న ఇనుపమెట్లను తొలగించారు. తర్వాతి కాలంలో నెహ్రూ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, అధికారులను పలుమార్లు కలిసి నిచ్చెన ఏర్పాటు చేయాలని అభ్యర్థించి వినతి పత్రాలు సమర్పించారు. నిచ్చన ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చిన నాయకులు అధికారులు మాట తప్పారని. నిచ్చెన ఏర్పాటు చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పలువురు వ్యాపారులు ఆ స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని. నాయకులు, అధికారులు స్పందించి నెహ్రూ విగ్రహానికి నిచ్చెన ఏర్పాటు చేసి జాతీయ నాయకుడైన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రతిష్టను కాపాడాలని కాంగ్రెస్ నాయకులు, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అభిమానులు కోరుతున్నారు.

**పార్కును పట్టించుకోని మున్సిపాలిటీ** అభివృద్ధిలో భాగంగా నెహ్రూ చౌక్ లో ఏర్పాటుచేసిన పార్కును మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల పార్కు ఆరంభ సూరత్వంగానే మారిందని. పార్కులోని చెట్లు గ్రీనరీ నీళ్లు లేక ఎండిపోయి కళావిహీనంగా మారిందని, పార్కులోని ఫౌంటెన్ లో కూడా నీళ్లు రావడంలేదని పట్టణంలోని మెయిన్ సెంటర్లో ఏర్పాటు చేసిన పార్కు పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వాటి పరిస్థితి ఏంటని. మున్సిపాలిటీ పనితీరును ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు మేల్కొని పట్టణంలో మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన పార్కును ఆహ్లాద భరితంగా మార్చాలని ప్రజలు, పకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## గుడివాడ జాగృతి క్లబ్ సేవలు అభినందనీయం



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** జాగృతి క్లబ్ వారు చక్కని సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారనీ, క్లబ్ ని ఉన్నత స్థాయికి తీసుకు వెళు తున్న అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్‌ని సభ్యులు ఆర్యన్ సొలసా అభినందించారు. అంతర్జాతీయ అధ్యక్షులు వారి పిలుపుమేరకు ప్రతినెల అమావాస్య రోజు జరుగు గుప్పెడు బియ్యం కార్యక్రమాన్ని శనివారం పెదపారుపూడి మండలంలో ఉన్న హ్యాపీ హోమ్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పైడి ఉదయకిరణ్ కు అందజేశారు. అలాగే క్లబ్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు వారి తల్లిదండ్రులు జ్ఞాపకార్థం వృద్ధులకు, విద్యార్థులకు మామిడి పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ కోశాధికారి బచ్చు ఉమామహేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు పాబోలు వీర వెంకట సత్యనారాయణ విద్యార్థులకు బింగో చిప్స్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శేగు బబిత మరియొక డిస్టిక్ కో ఆర్డినేటర్ గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితులపై హాస్పిటల్ సిబ్బందికి అగ్నిమాపక శాఖ శిక్షణ

● గుడివాడలోని ఆదిత్య, పెల్వికాన్ మరియు ఆర్.కె. హాస్పిటళ్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు..






**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్, పెల్వికాన్ హాస్పిటల్ మరియు ఆర్.కె. హాస్పిటల్ లలో శనివారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హాస్పిటళ్లలో అత్యవసర పరిస్థితులు ఎదురైన సమయంలో సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలపై అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. హాస్పిటల్స్ వంటి ప్రదేశాలలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. అగ్నిప్రమాదం సంభవించిన తొలి క్షణాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రాణనష్టం మరియు ఆస్తినష్టాన్ని తగ్గించవచ్చని వివరించారు. అదేవిధంగా హాస్పిటల్ సిబ్బందిచే అగ్నిమాపక పరికరాల వినియోగంపై ప్రాక్టికల్ డెమోలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను సురక్షితంగా బయటకు తరలించే మాక్ డ్రిల్ కూడా చేపట్టి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు సిబ్బందిలో అగ్నిమాపక భద్రతపై మరింత అవగాహన కల్పించాయి. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జీ. అంజనేయులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, ఆదిత్య హాస్పిటల్, పెల్వికాన్ హాస్పిటల్ మరియు ఆర్.కె. హాస్పిటల్ యాజమాన్యాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలి



**తిరువూరు,మే 16 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని సూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మరియు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినశాంతియుతంగా కలిసి జీవించే అంతర్జాతీయ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శాంతి, సామరస్యాలు నెలకొనాలని, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని ఆకాంక్షించారు. సమాజంలో మనుషుల మధ్య అనుబంధాలు తగ్గిపోవడానికి సెల్‌ఫోన్ వినియోగం ఒక కారణంగా మారుతోందని, కుటుంబ సభ్యులతో మరియు సమాజంతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రేమ, పరస్పర గౌరవం, సహనం ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్య, వైద్యంవ్యవసాయం తదితర రంగాల్లో పేద ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి, షీల్డులు అందజేసిఅభినందించారు. సమాజ సేవలో ముందుండే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు, విద్యావేత్తలు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు 'అడబాల' జన్మదిన వేడుకలు



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** శనివారం కాపు సేవా సమితి సీనియర్ సభ్యులు, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, వైయస్సార్సీపి మున్సిపల్ వింగ్ అధ్యక్షులు, సీనియర్ మున్సిపల్ కాంట్రాక్టర్, గుడివాడ పట్టణ ప్రముఖులు అడబాల అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంతో కాలంగా విశిష్ట సేవలు అందిస్తున్న అడబాల గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన ప్రజాసేవలో మరింత కాలం ఆరోగ్యంగా, ఆనందంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు జైశ్రీరామ్ గ్రూప్ సభ్యులు మరియు కాపు సేవా సమితి సభ్యులు తెలిపారు. అనంతరం కాపు సేవా సమితి సభ్యులు వడ్లాని సుధాకర్, వెంపల అప్పారావు, ఏలూరు వీరయ్య, జీన్స్ శంకర్రావు, విశ్వం శెట్టి కిషోర్ బాబు, లాయర్ ప్రభాకర్ రావు, నిమ్మగడ్డ శివ శంకర్రావు, పుప్పాల శంకర్రావు, చిలంకుర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని అడపాల దంపతులను ఘనంగా సత్కరించారు.

## తెల్లారిన ఉపాధి కూలీల బతుకులు

● కాకినాడ రూరల్ కొవ్వూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ కొవ్వూరు బైపాస్ రోడ్లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు ఉపాధి మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు మహిళ కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం తెల్లవారు జాము ప్రాంతంలో అత్యంత వేగంతో టిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అలాగే ఆ సమయంలో టిప్పర్ డ్రైవర్ మందు తీసుకున్నాడని తెలియజేశారు. కూలీలకు హాజరుకు ఉపయోగించే ఫేస్ యాప్కు నెట్ అందకపోవడంతో పనులు చేసుకుంటున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్ నమోదు కోసం రోడ్డు పక్కకు పిలిచినట్లుగా వారు చెప్పారు. 20 మంది పూర్తయిన తర్వాత వారు వెళ్లిపోగా మిగిలిన ఆరుగురికి యాప్ స్కాన్ చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు అక్కడి స్థానికులు చెప్పారు. ఈ ప్రమాదంలో చీడిగ ప్రాంతానికి చెందిన వాసంశెట్టి సత్యవతి, పాలిక కృష్ణవేణి, కాదా చిట్టెమ్మ, చెల్లూరి అన్నవరంలు మృతిచెందగా పాలిక నాగమణి, మట్టపర్తి అరుణ కుమారిలకు గాయాలయ్యాయి. ఉదయమే ఈ ప్రమాదం జరగడంతో ఈ వార్త దావానంలో చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించింది. గత మూడు నెలల కాలంలో కేవలం హైవే ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోయిన అనేక కుటుంబాలు వీధిన పడ్డాయి. కాకినాడ చుట్టుపక్కల గ్రామాల కూడలి హైవేగా మారడం గ్రామాలకు ఆనుకుని ఉన్నాయి. ఈ హైవే అరకొరగా పూర్తయిన రవాణా సౌకర్యానికి వీలు లేకపోయినా భారీ వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు నిర్వహించడం వల్ల అవగాహన లోపం వల్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక పేద కూలి పని చేసుకునే కుటుంబాలు రోడ్డును పడుతున్నాయి ప్రమాదాల బారినపడి రోడ్డును పడుతున్నాయి.. రోడ్డు భద్రత భవనాల శాఖ అధికారులు ఈ హైవేలపై పర్యవేక్షణ లోపం ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం హైవేపై జీబ్రా క్రాసింగ్లు వంటివి ఏర్పాటు చేయకపోవడం వల్ల హైవే రహదారిపై భారీ ప్రమాదాలు జరుగుతున్నవి. జిల్లా పోలీసులు గ్రామాల అనుకుని ఉన్న హైవేలపై ఏర్పాటు చేసిన పెట్రోలింగ్ వాహనాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ఎప్పటికప్పుడు నేత్రాలు పర్యవేక్షణ లోపం వల్ల రాత్రులు తెల్లవారులు రాత్రి సమయాలలో భారీ వాహనాలు అత్యంత వేగంతో ఈ రహదారులపై రాకపోకలు నిర్వహించడం తెల్లవారుజామున అదే వేగంతో రావడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నావని స్థానికులు తెలుపుతున్నారు. హైవేలపై పోలీస్ హైవే పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉండేలా జిల్లా పోలీసు వారు సహకరించాలని అనేకమంది కోరుతున్నారు.. భారీ వాహనాలు అలాగే లారీలు టిప్పర్లు వంటి ఇసుక మట్టి గ్రావెల్ వంటివి రాత్రులు రవాణా చేస్తున్న వాహనాలపై రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం రాత్రి సమయాలలో వాహనాలను తనిఖీలు చేయకపోవడం వల్ల కనీసం లైసెన్సు ఇన్సూరెన్స్ లేని వాహనాలు హైవేలపై అత్యంత వేగంతో తిరుగుతూ ప్రమాదాలు చేస్తున్నారని హైవే ని ఆనుకుని ఉన్న గ్రామస్తులు తెలుపుతున్నారు ఎప్పటికైనా రవాణా శాఖ వారు మేల్కొని రాత్రి సమయాలలో తిరిగే వాహనాలను తనిఖీలు చేసి సురక్షితంతో కూడిన వేగంతో రవాణా సౌకర్యాలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రవాణాశాఖ అధికారులను కోరుతున్నారు.. ప్రతి సంవత్సరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రమాదాల శాతం తగ్గిందని పేపర్ పై చెప్పడమే తప్ప ప్రతినెల హైవేలపై అనేక ప్రమాదాల బారిన పడి అనేక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని దీనిపై పోలీసు వారు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని హైవేలకు ఆనుకుని అనుసంధానంగా ఉన్న గ్రామస్తులు జిల్లా ఎస్పీని కోరుతున్నారు. మృతులంతా పేదలు, వ్యవసాయ కార్మికులు కావడంతో వారి కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది.

## అనాధ మృత దేహానికి అంత్య క్రియలు చేసి మానవత్వాన్ని చాటిన ఆర్కే వారియర్స్



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక రైల్వే స్టేషన్లో కాబట్టి కృష్ణ వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో ఆ పెద్దాయనకి ఎవరు లేకపోవడంతో పోలీసు వారి సమాచారంతో ఆ వృద్ధుడుకు అన్ని తామై అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్.. ! ఈ సందర్భంగా మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అనే నినాదంతో మా టీమ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా అనాధగా ఎవరు చనిపోకూడదని ఆలోచనతో వారికి అన్ని మేమే అంత్యక్రియలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గుడివాడ లో కృష్ణ అనే వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో పోలీసు వారు మమ్మల్ని సంప్రదించగా, ఆ వృద్ధుడికి అన్ని మేమే ఒక కొడుకు లాగా అంతక్రియలు చేసి ఆ వృద్ధుడు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నైజం రవి కిరణ్, గాదే చరణ్ కుమార్, మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

## తారకరామా వాకర్స్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ..



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** శనివారం తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం కెనరా బ్యాంక్ ఎదురుగా బాటకారులకు చల్లని మజ్జిగ వేసవి వేడిని తగ్గించడానికి తమ్మినేని రామ్మోహన్ రావు సౌజన్యంతో.. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా తమ్మినేని రామ్మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గరికపాటి సాంబశివరావు, మానవతా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, వాకర్స్ మాజీ అధ్యక్షులు దిమ్మిటి రమేష్, పి లక్ష్మయ్య, ఎస్ వెంకటేశ్వరరావు బిఎస్ఎన్ఎల్ వి వెంకటేశ్వరరావు, ఘంటసాల రామకృష్ణ తదితరులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

## ఆర్టీసీ ఈయూ ఉద్యోగుల ఎర్ర బ్యాడ్జీలతో నిరశన




**అమలాపురం,మే 16 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గేట్ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఎర్ర బాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో గ్యారేజ్ గేట్ వద్ద సమావేశమై తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం అనగా రేపుకూడా ఎర్ర బాడ్జీలు ధరించి విధులకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.వి.ఎస్. నారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహాశక్తి పథకం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 3000 కొత్త బస్సులు వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు ఇహెచ్ ఎస్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని, పాత రిఫరల్ విధానాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న కొత్త డి.ఏలు, ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండు చేశారు. 11వ, 12వ పీఆర్సీ కమిషన్లను నియమించి ఉద్యోగుల వేతన సమస్యలను పరిష్కరించాలని కోరారు. టైం డ్యామేజ్ పేరుతో ఉద్యోగులపై చేస్తున్న రికవరీలను తక్షణమే నిలిపివేయాలని డిమాండు చేశారు. కాలం చెల్లిన పాత టైర్ల కారణంగా ప్రమాదాల ముప్పు పెరుగుతోందని, వెంటనే కొత్త టైర్లు సరఫరా చేయాలని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న నైట్ హాల్ట్ అలవెన్సులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి ఉద్యోగుల ఆవేదన చేరే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ గేట్ మీటింగ్‌లో జిల్లా నాయకులు ఎం.డి. రజాక్, అమలాపురం డిపో అధ్యక్షుడు పి.వి. రమణ, కార్యదర్శి గణేష్, జంగా నాగేశ్వరరావు, కె. రవికుమార్,గ్యారేజ్ కార్యదర్శి ఎ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు,ఉద్యోగులు హాజరై సంఘీభావం తెలిపారు.

## బూత్ కన్వీనర్లకు శిక్షణ

-మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు



**విస్సన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లు ఆదివారం సాయంత్రం మూడు గంటలకు లక్ష్మీపురం మను గార్డెన్స్ లో తిరువూరు నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లు శిక్షణ కార్యక్రమం నకు హాజరు కావలసిందిగా మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, విజయవాడ పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి నల్లగట్ల స్వామిదాస్ , వైసిపి పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కందుల రవీంద్ర రెడ్డి , తిరువూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు తంగిరాల రామిరెడ్డి , తిరువూరు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు నల్లగట్ల సుధారాణి తదితరులు పాల్గొంటారని చెప్పారు.

## జనగణన సర్వే ను తనిఖీ చేసిన తహసీల్దార్



**పెనుగంచిప్రోలు, మే 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో జరుగుతున్న జన గణన కార్యక్రమాని శనివారం తహసీల్దార్ శాంతి లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు, మండలం లోని క్రింది స్థాయి అధికారులకు ఆదివారం నాటికి జనగణ న పూర్తి చేయాలని తెలిపారు,జనగణ న సర్వే కోసం వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించా లని తెలిపారు,సర్వే వారికి ఓటీపీలు, ఆధార్ నంబర్, పాన్ నంబర్ తెలపవలసిన అవసరం లేదని అన్నారు..

## చిన్నారుల్లో సృజనాత్మకతకు నాంది

● ఈ నెల 22 నుంచి AI స్మార్ట్ సమ్మర్ క్యాంపు --2026 ● సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం,మే 16 (వార్తాప్రభ) :** ఈనెల 22 నుంచి రామచంద్రపురం టౌన్ హాల్‌లో 6 నుంచి 14 సంవత్సరాల పిల్లల కోసం ప్రత్యేకంగా "మై విజ్ AI స్మార్ట్ సమ్మర్ క్యాంపు --2026" నిర్వహిస్తున్నట్లు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం తెలిపారు. చిన్నారుల్లో చదువు, ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడమే ఈ సమ్మర్ క్యాంప్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే మే 1 నుంచి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్, చెస్,డ్రాయింగ్, డాన్స్, వంటి పలు అంశాల్లో సమ్మర్ క్యాంపు విజయవంతంగా జరుగుతుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) కీలక పాత్ర పోషిస్తోందని, చిన్నప్పటి నుంచే పిల్లలకు సురక్షితమైన AI వినియోగంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. "మై విజ్ " ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లలకు AI ఆధారిత విద్య, సృజనాత్మక అభ్యాసం, ఆలోచనా శక్తి అభివృద్ధి, సమస్య పరిష్కార నైపుణ్యాలు నేర్పించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో భాగంగా పిల్లలకు చదవడం (Read), ఆలోచించడం (Think), సృజనాత్మకంగా రూపొందించడం (Create) వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే AI ద్వారా సోక్రటిక్ విధానంలో నేర్చుకునే పద్ధతులు, విద్యలో సమాధానాలను సులభంగా అర్థం చేసుకునే విధానం, సృజనాత్మక రచనలు, ప్రాజెక్ట్ తయారీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సురక్షితమైన AI విద్యా విధానం అందుబాటులో ఉంటుందని, భవిష్యత్ టెక్నాలజీ ప్రపంచానికి పిల్లలను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలను సమ్మర్ క్యాంప్‌లో నమోదు చేయాలని కోరారు. ఆసక్తి గల వారు పోస్టర్‌లో ఉన్న QR కోడ్ ద్వారా లేదా 96428 41444 నంబర్‌ను సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు. శిక్షణానంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామని వాసంశెట్టి సత్యం వెల్లడించారు.

## త్వరితగతిన జన గణన పూర్తి చేయండి

-మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జనగణన త్వరితగతిన పూర్తి చేయాలని ఏన్యూమరేయేటర్లకు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి చెప్పారు. సంబంధిత రికార్డులను ఆమె పరిశీలించారు

## ఆశీస్సులు అందించిన ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ దివ్య జన్మదినోత్సవ ఉత్సవ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు ఏవో ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ డి ఎల్ కె ప్రసాద్ లు ఆశీస్సులు అందించగా మండల ప్రజా పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన బండే



**కోడూరు,మే 16 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని స్వతంత్ర పురం జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో స్వతంత్రపురం సౌజన్యంతో కార్క్ బాల్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్.ను కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బండే శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. క్రీడా కారులను ప్రోత్సహిస్తూ గత 16 సంవత్సరాలుగా క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిమ్మన వెంకట నాంచారయ్య, బ్యాంక్ డైరెక్టర్ పూత బోయన శ్రీనివాసరావు, వెంకన్న, కాగిత శివప్రసాద్, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు



శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ ది 16/5/2026 సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు గర్ల్స్ హై స్కూల్ రిటైర్డ్ హెచ్‌ఎం డి.శ్యామ్ పేపర్ టాయ్స్ చేయటం నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి, పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

-గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :

# ఈ-విధంగా ఇంధన పొదుపు..

- ఎలక్ట్రికల్ సైకిల్‌పై కలెక్టరేట్‌కు వెళ్లిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- నా దేశం - నా బాధ్యతతో పొదుపు చర్యలకు శ్రీకారం
- పర్యావరణహిత, ఆదా సహిత జీవనశైలిపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం
- ముఖ్యమంత్రి పిలుపునకు అనుగుణంగా యంత్రాంగం అడుగులు



**విజయవాడ, మే 16 (వార్తాప్రభ) :** ప్రపంచ వ్యాప్త సంక్షోభం నేపథ్యంలో ప్రతిఒక్కరూ నా దేశం-నా బాధ్యత నినాదంతో పొదుపు చర్యలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని.. ఇంధన ఆదాతో ఆర్థికంగా లాభంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావొచ్చని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం ఉదయం నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు ఎలక్ట్రికల్ సైకిల్‌పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర, ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక్కో అడుగు ముందుకేస్తున్నామని.. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో ఖర్చులను నియంత్రిస్తూ, అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవాలన్న గౌరవ ముఖ్యమంత్రి పిలుపునకు అనుగుణంగా ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా డీజిల్, పెట్రోలు వాహనాలకు బదులు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం దిశగా ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ రోజు ఎలక్ట్రికల్ సైకిల్‌పై కార్యాలయానికి వెళ్లినట్లు వివరించారు. స్థానిక యువత రూపొందించిన ఈ-సైకిళ్లు చాలా బాగున్నాయని, ఇలాంటి ఇన్నోవేషన్స్‌ను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతి శుక్రవారం నో వెహికల్ డేను పాటించేలా అధికారులను ప్రోత్సహిస్తున్నామని, స్థానికంగా సందర్శనలు, తనిఖీలకు విద్యుత్ సైకిళ్లు, అదేవిధంగా దూర ప్రాంతాలకు విద్యుత్ వాహనాలను వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక పొదుపును సాధించే జీవనశైలిని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం ముందుండి ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తాను ఇప్పటికే రెండు చిట్టి పాంథర్ విద్యుత్ సైకిళ్లను కొనుగోలు చేశామని.. ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఈ సైకిల్‌పై ఏకధాటిగా 40 కి.మీ. ప్రయాణించవచ్చున్నారు. ఇలాంటి విద్యుత్ వాహనాల సమాచారాన్ని తెలుసుకోవాలనుకునేవారు కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## మునిపెడలో మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసిన వైసిపి శ్రేణులు....



**కృత్తివెన్ను,మే 16 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామం లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై స్థానిక వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసినిర్మించిన రహదారులు మట్టి అక్రమ రవాణా దారుల వలన ఎన్నో సంవత్సరాలు ఉండవలసిన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని వైసిపి నాయకులు ఆరోపించారు. సందర్భంగా కృత్తివెన్ను జడ్పిటిసి మైల రత్నకుమారి మాట్లాడుతూ, కృత్తివెన్ను మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా రేయంబ వాళ్ళు యదేచ్చగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని రత్నకుమారి ఆరోపించారు. మండలంలో సుమారుగా 1500 ఎకరాల చెరువులను తవ్వి ఆ మట్టిని ఇతర జిల్లాలకు ఒక్కొక్క టిప్పర్ కు 30 వేల వరకు మట్టిని తరలించి అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైల రత్నకుమారి మాజీ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పి మహేష్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

## పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలి

### --ఎంపీ వల్లభనేని బాలశౌరికి యలమర్రు గ్రామ అభివృద్ధి కమిటీ వినతి



**విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ను యలమర్రు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ శనివారం ఉదయం కలసి పుల్లేటి కాలువపై యలమర్రు శివారు కండ్రిక గ్రామం వద్ద నిర్మించాల్సిన నూతన వంతెనకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయ వివరాలతో కూడిన మెమొరాండంను ఎంపీ బాలశౌరికి సమర్పించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో వంతెన లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు, రవాణా, అత్యవసర సేవల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని తెలిపారు. పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణం చేపడితే కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు సహా పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడి, గ్రామీణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తుల వినతిపై స్పందించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. వంతెన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు విషయమై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో స్వయంగా మాట్లాడారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని, వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా తన వంతు సహకారం అందిస్తానని గ్రామ కమిటీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు..

## తాలీం ఎ.హునర్ టాలెంట్ టెస్టుకు పరీక్ష కేంద్రాలు సర్వం సిద్ధం



**అమలాపురం,మే 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ శాఖ, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న తలీం ఎ.హునర్ టాలెంట్ టెస్టు సర్వం సిద్ధం అని ఆంధ్రప్రదేశ్ వాక్ఫ బోర్డు సభ్యులు హాజీ ముకరం హుస్సేన్ పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల 339.విద్యార్థులు రాజమండ్రి లోని రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయటం జరుగుతుంది ఈ 2 సెంటర్లను మైనారిటీ,న్యాయ శాఖ మంత్రి, ఫరూఖ్ ఆదేశాల మేరకు,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ అబ్దుల్ అజీజ్ సూచనలు మేరకు హాజీ ముకరము హుస్సేన్ ఈరోజు ఆల్ అమీర్, డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ , సెంట్రల్ లను సందర్శించి వసతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ మహబూబ్ షరీఫ్ , కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ బషీర్,మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ అప్సరి,వక్ఫ్ మొహమ్మద్ షఫీ, అలీషా, జానీ, జిల్లా అధికారులతో కలిసి పర్యవేక్షించి అధికారులను కొన్ని ముఖ్య సూచనలు ఇవ్వటం జరిగింది, ప్రత్యేకంగా తాగునీరు, శానిటేషన్ సెక్యూరిటీ . పూర్తిగా శ్రద్ధ వహించాలని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర వక్త బోర్డు సభ్యులు హాజీ మొకరం హుస్సేన్ మాట్లాడుతూ మన భారతదేశంలో మొదటి సారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, యువ నాయకులు నారా లోకేష్ సూచనల మేరకు ఈ విధంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్ విద్యను సామాన్య మైనారిటీ పిల్లలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని. విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటలకు కచ్చితంగా సమయపాలన చేసి పరీక్ష కేంద్రాలకు హాల్ టికెట్ తీసుకొని హాజరవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ టెస్టు రాస్తున్న 8వేల మంది విద్యార్థులకు ఆల్ ది బెస్టు చెప్పారు.



# మమ్మల్ని ఓటర్లుగానేనా.. మనుషులుగా గుర్తించరా..?

పొట్ట చేత పట్టుకొని 35 ఏళ్ల క్రితం ఒరిస్సా రాష్ట్రం నుంచి ఆంధ్రా కు వలస వచ్చిన కార్మికుల బ్రతుకులు దుర్భరంగా మారాయి.మమ్మల్ని ఓటర్లుగా కాకుండా మనుషులుగా గుర్తించాలని వీరు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా....మా బ్రతుకులు మారడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లకు ఒకసారి ఓట్ల కోసం రాజకీయ పార్టీల నాయకులు మా గుడిసెలు సందర్శించి మీకు మంచినీటి సౌకర్యం కల్పిస్తాం, రోడ్లు వేస్తాం ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తాం...అది చేస్తాం..ఇది చేస్తాం మీ బతుకులు మారుస్తాం....అని కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన తరువాత ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటున్నారు.తాము ఏళ్ల తరబడి కడింపోతవరం గ్రామ పరిధిలోని గాంధీ క్యాంపు, గడ్డమణుగు లోయ గ్రామంలోని మాస్టర్, క్యాంపుల లో నివాసం ఉంటున్నాము. ఇక్కడ కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. రోజువారి కూలి పనులు చేసుకొని బ్రతుకుతున్నామని, మా పిల్లలు చదువుకోవడానికి ఇక్కడ ప్రభుత్వం పాఠశాల కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కన్నీరు పెడుతున్నారు.ఎందుకు మాపై ఇంత వివక్షత చూపుతున్నారని లోయ గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

### ఎన్నాళ్ళు మాకు ఈ నరకయాతన..?

- అభివృద్ధికి ఆమడ దూరంలో కడింపోతవరం, గడ్డమణుగు లోయగ్రామాలు
- దాహం కేకలు పెడుతున్నా కనికరించని అధికారులు, ప్రజాప్రతినిధులు
- కలుషిత నీటితోనే స్నానం.చర్మ రోగాలతో ప్రజలు అవస్థలు
- 35 ఏళ్లుగా గుడిసెల్లోనే నివాసం
- అయినా ఇల్లు, ఇళ్ల స్థలాలు లేవు.అర్హత ఉన్నా పెన్షన్ లు ఇవ్వరు
- మా బతుకులు రెండింటికి చెడ్డా రేవడిలా తయారయ్యాయి
- ప్రభుత్వాలు మారుతున్నా....మారని మా బ్రతుకులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న కార్మికులు







శరీరంపై నల్లటి మచ్చలు

**జి.కొండూరు(బ్యూరో చీఫ్),మే 16 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామ శివారు కడింపోతవరం గ్రామం గాంధీ క్యాంపు, గడ్డమణుగు గ్రామ శివారు లోయ గ్రామంలోని మాస్టర్ క్యాంపులలో నివాసముంటున్న ప్రజలు కనీస మౌలిక సదుపాయాలు లేక దుర్భర జీవితం గడుపుతు న్నారు.ఈ క్యాంపు లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని చెప్పడం ఏమాత్రం అతిశక్తి కాదు.35 ఏళ్ల నుంచి ఉంటున్న ఇక్కడి ప్రజలకు కనీసం త్రాగేందుకు మంచినీరు లేదు. గాంధీ క్యాంపు లో 30 కుటుంబాలు,మాస్టర్ క్యాంపు లో 40 కుటుంబాలకు సంబందించి 250 మందికి పైగా జనాభా ఉండగా వీరిలో 150 మందికి ఓట్లు ఉన్నాయి.గతంలో ఇక్కడ కొంతమందికి ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగింది. ఇంకా చాలామంది కుటుంబాలవారు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారు.

**దాహం కేకలు పెడుతున్న ప్రజలు:** గాంధీ, మాస్టర్ క్యాంపులలో నివాసం ఉంటున్న ప్రజలు దాహం కేకలు పెడుతున్నారు. వీరికి గడ్డమణుగు, పినపాక గ్రామ పంచాయితీ అధికారులు సురక్షిత మంచినీరు కూడా సరఫరా చేయడంలేదు.నిత్యవసరాల కు వాడుకునే నీరు కూడా కలుషితమయ్యాయి.చేతి పంపులు నుంచి నీరు పచ్చరంగులో వస్తున్నాయి. గత్యంతరం లేక ఆ నీటితో స్నానం చేస్తే దురదలుతో పాటు శరీరంపై మచ్చలు వస్తున్నా యని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.గతంలో ఎంపీ నిధులతో గ్రామ పంచాయితీ లకు వాటర్ ట్యాంక్ లు అందజేశారు. కనీసం ఆ వాటర్ ట్యాంక్ ల ద్వారా అయినా మంచినీరు సరఫరా చేయాలని రెండు క్యాంపు ల ప్రజలు కోరుతున్నారు.

**ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు :** కడింపోతవరం,గడ్డమణుగు లోయ గ్రామాల ప్రజలు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు.ఒరిస్సా రాష్ట్రం నుంచి 35 ఏళ్ల క్రితం ఇక్కడికి వలస వచ్చి గుడిసెల్లోనే నివాసం ఉంటున్నారు.వీరికి ఆధార్, రేషన్ కార్డులు ఇక్కడే ఉన్నాయి.అయినా వీరికి నేటికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు లేవు.అర్హత ఉన్నా పెన్షన్ లు రావడంలేదు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా వీరికి అందడం లేదు.ఉండేది గుడిసెల్లో అయినా కరెంట్ బిల్లులు మాత్రం రూ.1000 ల నుంచి రూ.2000 లు వరకు కరెంట్ బిల్లులు వస్తున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మరో చోట ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**కూలి డబ్బుల్లో సగం మంచినీళ్లు కొంటానికే సరిపోతున్నాయి:**
**-అస్మతి బాగ్, కడింపోతవరం**



పినపాక గ్రామ పంచాయితీ అధికారులు మంచినీటి సౌకర్యం కల్పించక పోవడంతో అందరం మినరల్ వాటర్ కొనుక్కోవల్సి వస్తోంది.కూలి డబ్బుల్లో సగం మంచినీళ్లు కొంటానికే సరిపోతున్నాయి. 20 లీటర్ల టిన్ రూ.20 లు పెట్టి కొనాల్సి వస్తుంది.మంచినీళ్ల కొనుగోలుకే నెలకు రూ. 1200 నుంచి రూ. 1500 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.మినరల్ వాటర్ కొనటం మాకు భారంగా మారింది.

**పారిశుధ్యం అస్తవ్యస్తం**
**-రత్నకుమారి,కడింపోతవరం.**



ఇక్కడ పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. పంచాయితీ అధికారులు దోమల మందు పిచికారి చేయడం కానీ, బ్లీచింగ్ చల్లించడం గాని చేయడంలేదు.వైద్య సదుపాయం అందుబాటు లో లేదు.పిల్లలకు జ్వరం వస్తే ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి ఆటోకి రూ.300 నుంచి రూ.400 వరకు ఖర్చు అవుతుంది.చేతి పంపు లో నుంచి కలుషిత నీరు వస్తున్నాయి.ఆ నీటితో స్నానం చేస్తే దురదలతో పాటు శరీరం పై నల్లటి మచ్చలు వస్తున్నాయి.

**ఉపాధి అవకాశాలు కల్పించాలి :**
**-హేమలత పులి, కడింపోతవరం.**



ప్రభుత్వం మాకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.35 ఏళ్ల క్రితం ఒరిస్సా నుంచి ఇక్కడికి వచ్చాము.రేషన్, ఆధార్, ఓటరు ఐడి కార్డులు ఇక్కడే ఉన్నాయి. ఇక్కడే ఓట్లు వేస్తున్నాము.అయినా ప్రభుత్వ పథకాలు అందడం లేదు.ఒరిస్సా వెళితే వాళ్లు మమ్మల్ని ఆంధ్రా వాళ్లు అంటున్నారు.ఇక్కడ వారు ఒరిస్సా వాళ్లు అంటున్నారు.మా బతుకులు రెండింటికి చెడ్డా రేవడిలా తయారయ్యాయి.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,మే 16 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం పాండ్రాక గ్రామంలో మరియు బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాలను ప్రారంభించి పశువులకు మందులు, దాణాలు అనేక రకాల గడ్డి విత్తనాలను రైతులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు ప్రభుత్వ అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీనగరం అభయాంజనేయ స్వామిని దర్శించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,మే 16 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం గాంధీనగరశీ లో వెంచేసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా శనివారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించరు ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండలం కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## జీజీహెచ్‌లో దారుణం.. ఒక్క బెడ్‌పై ఆరుగురు రోగులు!



**గుంటూరు,మే 16 (వార్తాప్రభ) :** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవ పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. ఆసుపత్రి అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో వాస్తవాలు లేవు. ఆసుపత్రిలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్‌పై ఆరుగురు రోగులు కూర్చోవాల్సి వస్తోంది. మరికొందరు వీల్ కుర్చీలపైనే చికిత్స పొందుతున్నారు. ఈ దుస్థితి అధికారులు, నేతల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188